Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక : 191 | శనివారం, మార్చి 23 2024 | పేజీలు - 8 | వెల : 3 రూ/..

## అమేథీ,రాయబరేలీలను

# వదులుకున్నట్లేనా ?

### ఆసక్తి చూపని రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ జాబితాలో కానరాని వీరి పేర్లు



**న్యూఢిల్లీ,మార్చి22:** కాంగ్రెస్ జాబితాలు విడుదలవుతున్నా ప్రధాన స్థానాల్లో మాత్రం అభ్యర్థులు ఎవరన్నది కొలిక్కి రావడం లేదు. ఇందులో యూపిలోని రాయబరేలి, అమేథీ స్థానాలు ఉన్నాయి. తాజా జాబితాలో కూడా ఈ స్థానాలపై స్పష్టత రాలేదు. రాహుల్ కూడా మళ్లీ వయనాడ్‌నే ఎంచుకున్నారు. ప్రియాంక రాయబరేలి నుంచి పోటీకి దిగుతారని ప్రచారం సాగింది. అయినా స్పష్టత రావడం లేదు.

అమేథీ, రాయ్‌బరేలీ.. ఈ పేర్లు వినగానే గాంధీల కుటుంబమే గుర్తుకువస్తుంది. ఉత్తరప్రదేశ్‌లోని అత్యంత కీలకమైన ఈ రెండు నియోజకవర్గాలు తొలి నుంచీ గాంధీల కుటుంబానికి కంచుకోటలుగా నిలుస్తూ వచ్చాయి. అయితే ఇప్పుడు వీటికి బీటలు వారాయి. నియోజకవర్గాలపై గాంధీల పట్టు చేజారుతున్నది. ఈ రెండు స్థానాలలో ఈసారి రాయబరేలీ నుంచి ప్రియాంక గాంధీ, అమేథీ నుంచి రాహుల్‌గాంధీ బరిలోకి దిగుతారని అందరూ భావిస్తుండగా.. వారు మాత్రం నిరాసక్తత చూపుతున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొంటు న్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అమేథీలో బీజేపీ నాయకురాలు స్మృతీ ఇరానీ చేతిలో రాహుల్‌గాంధీ ఘోర పరాజయం పాలయ్యారు. ఈ క్రమంలో ఈసారి మళ్లీ అక్కడ పోటీచేసేందుకు ఆయన వెనకడుగు వేస్తున్నారు. ఇక రాయబరేలి నుంచి వరుసగా ఐదుసార్లు లోక్‌సభ ఎన్నికైన సోనియాగాంధీ.. ఈ సారి లోక్‌సభ బరి నుంచి తప్పుకున్నారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో రాజస్థాన్ నుంచి గెలుపొందారు. దీంతో రాయబరేలీ స్థానం నుంచి ఈసారి ఆమె కుమార్తె ప్రియాంక వాద్రాను బరిలోకి దించాలని కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్ కమిటీ తీర్మానం చేసింది. అయితే ప్రియాంక మాత్రం అందుకు ఆసక్తి చూపడం లేదని సమాచారం. అమేథీ నియోజకవర్గం 1967 నుంచి గాంధీలకు పెట్టనికోటగా ఉన్నది. ఇందిరాగాంధీ చిన్న కుమారుడు సంజయ్ గాంధీ 1980లో అమేథీ నుంచి గెలుపొందారు. ఆయన మరణించిన తరువాత రాజీవ్‌గాంధీ 1981లో జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించారు. ఆయన 1991లో హత్యకు గురయ్యేవరకు ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. అనంతరం సోనియా గాంధీ 1999లో గెలుపొందగా, 2004లో రాహుల్‌గాంధీ ఈ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2019 వరకు రాహుల్ ఈ సీటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మొదటిసారిగా బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో 55వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయితే ఈ పరిస్థితిని గమనించే ఆయన గత ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నుంచి కూడా పోటీ చేసి అక్కడ గెలుపొందారు. ఇప్పుడు కూడా అక్కడి నుంచే బరిలోకి దిగుతున్నారు. అమేథీ, రాయబరేలీలో బిజెపిదే విజయమని నేతలు ప్రకటిస్తున్నారు. దీంతో వారు గెలుస్తారా లేదా అన్న అనుమానాలు బలపడ్డాయి. దీంతో వారు పోటీకి దిగుతారా లేదా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఇక్కడి నుంచి ఎవరిని దింపుతుందన్న చర్చ సాగుతోంది.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో

# కింగ్‌పిన్ కేజ్రీవాల్

- ప్రధాన సూత్రధారి కేజ్రీవాల్ మాత్రమే
- కవితతో నేరుగా మాట్లాడినట్టు ఇడి అధికారుల వెల్లడి
- కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశ పెట్టిన ఇడి



**న్యూఢిల్లీ,మార్చి22 :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు తెలిపారు. ఇది కేవలం వందకోట్ల వ్యవహారం కాదని, లంచాల్లో భాగస్వామ్యం కూడా తోడు కావడంతో ఈ మొత్తం కనీసం 600 కోట్లు ఉంటుందని ఇడి కోర్టుకు తెలియచేసింది. గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్‌ను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు ప్రవేశపెట్టారు. ఈ కేసులో ప్రశ్నించేందుకు కేజీవ్రాల్‌ను 10 రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని జడ్జిని ఈడీ కోరింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న అరవింద్ కేజీవ్రాల్‌ను గురువారం రాత్రి 9:05 గంటలకు అరెస్టు చేశామని, 24 గంటల్లోపు అతడిని జడ్జి ముందు హాజరుపరిచినట్టు ఈడీ పేర్కొంది. రిమాండ్ కోరుతూ దరఖాస్తు ఇచ్చామని, అన్ని నిబంధనలను పాటించి కేజీవ్రాల్‌ను అరెస్ట్ చేశామని ఈడీ అధికారులు కోర్టుకు వెల్లడించారు. కేజీవ్రాల్ అరెస్టుపై బంధువులకు కూడా సమాచారం అందించామని, అరెస్టుకు సంబంధించిన ఆధారాలను 28 పేజీల్లో రాతపూర్వకంగా అందజేశామని వివరించారు. అరెస్టు పంచనామా కూడా తమ వద్ద ఉందని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు.

# కేజ్రీవాల్ అరెస్ట్ చరిత్రలో చీకటిరోజు

### మాజీ సిఎం కెసిఆర్ విమర్శలు



**హైదరాబాద్,మార్చి22 :** దిల్లీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ అరెస్టు రాజకీయ ప్రేరేపితమని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. ఆయన అరెస్టు..దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజుగా అభివర్ణిం చారు. ప్రతిపక్షాలను లేకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో భాజపా పనిచేస్తోందని విమర్శించారు. హేమంత్ సోరెన్, కవిత అరెస్టులు ఇందుకు నిదర్శనమన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటి చర్యలను భారాస తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. అక్రమ కేసులను వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# భూటాన్ చేరుకున్న ప్రధాని మోడీ

### రెండ్రోజులు పర్యటనలో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ

**న్యూఢిల్లీ,మార్చి22 :** రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం భూటాన్ వెళ్లారు. గురువారమే పీఎం మోదీ భూటాన్ వెళ్లాల్సి ఉండగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పర్యటన వాయిదా పడింది. పారో విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే స్వాగతం పలికారు. భారత్-భూటాన్ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో తాను ఈ పర్యటనకు వెళు



తున్నట్లు మోదీ ఎక్స్ లో ట్వీట్ చేశారు.

భూటాన్ రాజు మెజెస్టి, ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గేతో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు ట్వీట్ లో పేర్కొన్నారు. భారత్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఎలక్షన్లకు ముందు భూటాన్ పర్యటనను ప్రధాని మోదీ తన చివరి విదేశీ పర్యటనగా భావిస్తున్నారు. ద్వైపాక్షిక అంశాలపై ముఖ్యంగా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# పెరుగుతున్న విద్యుత్ వాడకం

**హైదరాబాద్,మార్చి22:** వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్‌వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. మున్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. గత ఏడాది మార్చి చివర్లో 13 వేల 688 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ను అధిగమించింది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది.



# నా నిర్ణయం మిమ్ములను బాధ పెట్టి ఉండొచ్చు

### నన్ను నమ్మండి ప్లీజ్..అభిమానులతో ఆర్‌ఎస్పీ

**హైదరాబాద్,మార్చి22 :** తన రాజకీయ ప్రస్థానంలో ఇటీవల జరిగిన కొన్ని పరిణా మాలు మిమ్మల్ని బాధపెట్టి ఉండవచ్చని శ్రేయోభిలాషులను ఉద్దేశించి నాగర్‌కర్నూలు పార్లమె ంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఒక ఉన్నతమైన లక్ష్య సాధన కోసం కొన్ని త్యాగాలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. అయితే ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండా.. తన మీద సోషల్‌మీడియా వేదికగా కొన్ని శక్తులు తీవ్రమైన దాడి చేశాయని.. ఇంకా చేస్తూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అనాగరికమైన దాడులు తనకు కొత్త కాదని తెలిపారు. పేద ప్రజల జీవితాలను సమూలంగా మార్చాలన్న లక్ష్యం నుంచి తనను ఈ చిల్లర రాజకీయాలు దూరం చేయలేవని స్పష్టం చేశారు. తన మీద నమ్మకంతో నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించినందుకు కేసీఆర్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇన్నాళ్లూ పీడిత ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేశానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.



# సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ

### బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచన

**న్యూఢిల్లీ,మార్చి22 :** సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ తగిలింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. తన అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ నిర్వహించింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు సుప్రీం ధర్మాసనం జత చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను మాత్రమే విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 6 వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది.


# కాప్రాలో ఆగని అక్రమ నిర్మాణాలు

## – పట్టించుకోని అధికారులు...
## – మొద్దునిద్రలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది..

**తెలంగాణవీణ కాప్రా :** కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కాప్రా,ఏ.ఎస్ రావునగర్, చర్లపల్లి, హెచ్ బి కాలనీ డివిజన్ లలో వెలుసున్న అక్రమ నిర్మాణాలు ఇష్టారాజ్యంగా వెలుస్తున్నా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది అందినంత దండుకోని అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


చర్లపల్లి ఈసీ నగర్ లో వెలుస్తున్న అక్రమ నిర్మాణం


కుషాయిగూడ వీఎన్ రెడ్డినగర్ లో అదనపు అంతస్తుల నిర్మాణం




జమ్మిగడ్డలో ఆదనపు అంతస్తుల నిర్మాణం


కాప్రా ఆరెంజ్ ప్రతిష్టలో....

సర్కిల్ పరిధిలోనే విచ్చలవిడిగా అక్రమనిర్మాణాలు కొనసాగుతున్నా పర్యవేక్షణ లోపించడంతో నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీనగర్, చక్రిపురం, రెడ్డికాలనీ, వీఎన్ రెడ్డినగర్, కుషాయిగూడ ప్రాంతాల్లో నిబంధనలను అతిక్రమిస్తూ యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో బారీ మొత్తంలో ప్రభుత్వ అధాయానికి గండీపడుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవటం శోచనీయం. స్థానికంగా కొనసాగుతున్న అక్రమనిర్మాణాలకు స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉన్నాయనే ఆరోపణలున్నాయి. సర్కిల్ వ్యాప్తంగా జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న నోటీసులతో చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదంటూ ఆర్భాటపు ప్రకటలు జారీ చేస్తున్నారనే తప్ప అమలు చేయటంలో పూర్తిగా విఫలమైతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పేద మద్యతరగతి ప్రజలు నిర్మించే నిర్మాణాల పట్ల కొరడా ఝులిపించే అధికారులకు బడా బాబులు చేపడుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలకు ఏలాంటి నిబంధనలు వర్తించదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

### కాప్రాలోనే తిష్టవేసిన సిబ్బంది...

కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విబాగంలో పనిచేసే కొంతమంది సిబ్బంది ఇక్కడే ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తూ చక్రం తిప్పుతున్నారనే విమర్శులున్నాయి. అక్రమ నిర్మాణాల నుంచి అందినంత దండుకుంటూ లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్నారానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల అడుగులకు మడుగులోత్తుతూ అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారు. అన్ని విబాగాల్లో బదిలీలు జరిగినా టౌన్ ప్లానింగ్ విభాగంలో మాత్రం ఏళ్ల తరబడి పలువురు సిబ్బంది ఇక్కడే తిష్టవేసుకుని విధులు నిర్వహించడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాదారణ బదీలీలు అందరికీ వర్తించేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కొరుతున్నారు.

### ఉన్నతాధికారులు దృష్టి సారించాలి..

సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్మాణాలను పెంచి పోషిస్తున్న సిబ్బందిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. మహానగర పాలక సంస్థ పరిధిలో కాప్రా సర్కిల్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిందనే అపోహాల నుంచి విముక్తి కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రెండవ జాతీయ సాంకేతిక సింపోసియం ఇగ్నైట్ 2కే24 ని ఘనంగా ప్రారంభించారు

**తెలంగాణ వీణ/ఓయూ:** ఓయూ ఇంజనీరింగ్ కళాశాల మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలో కళాశాల ఫెస్ట్ లో భాగంగా రెండవ జాతీయ సాంకేతిక సింపోసియం ఇగ్నైట్ 2కే24 ని ఘనంగా ప్రారంభించారు. ప్రొఫెసర్ పి చంద్రశేఖర్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్, ఇన్చార్జ్ హెడ్, మైనింగ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు అధ్యక్షత వహించగా, శ్రీ బి. ఆర్. వి సుశీల్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ, తెలంగాణ గారు ముఖ్య అతిథిగా డాక్టర్ హిమాన్ను భూషణ్ సాహూ, ప్రొఫెసర్, మైనింగ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, ఎన్ ఐ టి రూర్కెలా, డాక్టర్ ఎం.ఎస్ వెంకటరామయ్య, అడ్వైజర్, వెన్సర్ కన్స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్, శ్రీ డి.ఎన్ ప్రసాద్, అడ్వైజర్ (రిటైర్డ్), మినిస్ట్రీ ఆఫ్ కోల్, డాక్టర్ కె శ్రీనివాస్, రిటైర్డ్ ప్రొఫెసర్, అన్నా యూనివర్సిటీ లు విశిష్ట అతిథులుగా విచ్చేశారు.

ఈ సింపోసియంలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ మోడల్లను, స్టాళ్లను అతిథులు ప్రారంభించి, సందర్శించారు. ఇందులో అండర్ గ్రౌండ్ మైండ్ ని ఒక మోడల్ గా చిత్రీకరించడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. అందులో కేజ్ వైండింగ్, డైరెక్టర్ రోప్ హాలేజ్, ఎండ్లెస్ రూప్ హాలేజ్, ఏరియల్ రోప్ వే, బెల్ట్ కన్వేయర్ వంటి మెన్ మరియు మినరల్ ట్రాన్స్పోర్టేషన్ పద్ధతులు అబ్బురపరిచే విధంగా ఉన్నాయి. వీటితో పాటు అండర్గ్రౌండ్ మైన్ వెంటిలేషన్ సిస్టమ్, బకెట్ వీల్ ఎక్స్కవేటర్, డీప్ సీ మైనింగ్ వంటి నూతన మోడల్లను తయారు చేశారు.

తరువాత సింపోసియంను ప్రారంభిస్తూ ప్రొఫెసర్ పి చంద్రశేఖర్ ఇన్చార్జ్ హెడ్, ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ మైనింగ్ డిపార్ట్మెంట్ రెండవసారి ఇగ్నైట్ ను నిర్వహిస్తున్నప్పటికీ ఎంతో పరిపక్వతతో చేసిన మోడళ్లు ఆసక్తికరంగా ఉన్నాయని ప్రశంసించారు. ప్రొఫెసర్ హిమాన్ను భూషణ్ సాహూ గారు మాట్లాడుతూ విద్యార్థులు ఆన్లైన్ ద్వారా అందించే విద్యను కూడా అభ్యసిస్తూ వారి విజ్ఞానాన్ని పెంచుకోవాలని, వర్కింగ్ మోడల్ ఆకర్షించాయని అన్నారు.శ్రీ డి.ఎన్ ప్రసాద్, డాక్టర్ ఎం.ఎస్ వెంకటరామయ్య, ప్రొఫెసర్ కె శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యత, విజ్ఞానం ఇటువంటి సింపోసియాల ద్వారా పెంపొందుతాయని కాబట్టి ఇటువంటివి ఎక్కడ జరిగిన పాల్గొనాలని సూచించారు.ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ బి ఆర్ వి సుశీల్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు సృష్టించిన మోడళ్లు అద్భుతంగా ఉన్నాయని, వారి విద్యా విధానంలో నూతన టెక్నాలజీని అనుసంధానించుకోవాలని, దానిపై మరింత అవగాహనతో డిగ్రీ అందుకున్న తర్వాత ఇండస్ట్రీలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుకోవాలని చెప్పారు. ఈ సింపోసియంలో వివిధ కాలేజీలకి చెందినటువంటి విద్యార్థులు, అధ్యాపకులు ముఖ్యంగా తమిళనాడులోని అన్నా యూనివర్సిటీ మైనింగ్ డిపార్ట్మెంట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. ఇందులో ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజీ మైనింగ్ అధ్యాపకులు శ్రీ ఎం సతీష్ కుమార్, శ్రీ ఇ శ్రీనివాస్, శ్రీ ఎన్ ఎస్ ఆర్ కె ప్రసాద్, మరియు మైనింగ్ అల్యూమిని శ్రీ సి హెచ్ మధుసూదన, స్టూడెంట్ కన్వీనర్ శ్రీ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సింపోసియంలో భాగంగా నిర్వహించిన టెక్నికల్ సెషన్ లో శ్రీ డి ఎన్ ప్రసాద్ గారు "వాతావరణ మార్పు- సుస్థిరమైన మైనింగ్ విధానాలు" అనే అంశంపై విద్యార్థులతో అవగాహన చర్చ నిర్వహించారు.ఈ సింపోజియ ంకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, డి సి యస్ లిమిటెడ్, యన్.యం.డి.సి లిమిటెడ్, టి.యస్.యం.డి.సి లిమిటెడ్, వెన్సర్ కన్స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్, బి.జి.ఆర్ మైనింగ్ అండ్ ఇన్ఫ్రా లిమిటెడ్ మరియు ఎ.యం.ఆర్ కన్స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ వారు స్పాన్సర్లుగా వ్యవహారించారు.



# ఓయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా ప్రారంబమయిన స్టూడెంట్స్ టెక్నికల్ సింపోజియం 2024 ఉత్సవాలు



**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో స్టూడెంట్స్ టెక్నికల్ సింపోజియం 2024 ఉత్సవాలను శుక్రవారం ఓయూ వీసీ డా. రవీందర్ ఘనంగా ప్రారంభించారు. టెక్నికల్ సింపోజియంలో భాగంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం లో నిర్మాణ్ పేరుతో విద్యార్థులు టెక్నికల్ సింపోజియంలను నిర్వహించారు. కాగా రెండు రోజుల పాటు జరిగే సింపోజియం ఉత్సవాల్లో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసి రూపొందించిన నమూనాలను ప్రదర్శనల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓయూ వీసీ డా. రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి టెక్నికల్ సింపోజియంలు నిర్వహించడం ద్వారా వారిలో ఉన్న సృజనాత్మక శక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అభిప్రాయపడ్డారు. అదేవిదంగా ఇంజనీరింగ్ రంగంలో భవిష్యత్లో ఎదురయ్యే సవాళ్లకు విద్యార్థి దశ నుంచే నూతన ఆవిష్కరణలు చేపట్టి పరిష్కార మార్గాలను కనుగొనడానికి ఇటువంటి సింపోజియంలు తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ రాజశేఖర్, స్టూడెంట్ ఆడ్వజర్ ప్రొ. రాజశేఖర్ రెడ్డి, స్టూడెంట్ కన్వీనర్. శ్రీనాద్. కె. ఉదయ్ కిరణ్, సిహెచ్ ప్రచేతన్, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెకానికల్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకరినా స్టూడెంట్స్ టెక్నికల్ సింపోజియం



**తెలంగాణ వీణ/ఓయూ:** ఓయూ ఇంజనీరింగ్ కాలేజీలో స్టూడెంట్స్ టెక్నికల్ సింపోజియం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైట్ చాన్సర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. టెక్నికల్ సెంపోజియంలో భాగంగా మెకానికల్ ఇంజ నీరింగ్ విభాగంలో మెకరినా పేరుతో విద్యార్థులు టెక్నికల్ సింపోజియంలను ఏర్పాటు చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసి రూపొందించిన నమూనాలను ప్రదర్శనల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని, నాయకత్వ లక్షణాలను పెంపోందింపజేయడానికి ఇటువంటి టెక్నికల్ సిం పోజియంలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ డా. రవీందర్, అసోసియెట్ వైస్ ప్రెసిడెంట్ ఫణీ కౌండన్య, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. చంద్రశేఖర్, స్టూడెంట్ కన్వీనర్ అనురాగ్ కో– కన్వీనర్ శశాంక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎ

# ఓయూ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సృజనాత్మక శక్తితో ఏర్పాటు చేసిన చంద్రాయన్ 3 నమూనా




**తెలంగాణ వీణ/ఓయూ:** ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా ప్రారంబమయిన..
ఆకృతి స్టూడెంట్స్ టెక్నికల్ సింపోజియం 2024 ఉత్సవాలువాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ కాలేజీలో స్టూడెంట్స్ టెక్నికల్ సింపోజియం 2024 ఉత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంబమయ్యాయి. టెక్నికల్ సెంపోజియంలో భాగంగా ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విభాగంలో ఆకృతి తో విద్యార్థులు టెక్నికల్ సింపోజియను నిర్వహించారు. కాగా రెండు రోజుల పాటు జరిగే సింపోజియం ఉత్సవాల్లో ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసి రూపొందించిన నమూనాలను ప్రదర్శనల్లో డారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ. రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి నూతన ఆవిష్కరణలు చేపట్టడానికి ఇటువంటి టెక్నికల్ సింపోజియంలు ఎంతగానో తోడ్పడుతాయ కార్యక్రమంలో డీఆర్డీఓ డైరెక్టర్ డా. జాగీర్దార్, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొ. చంద్రశేఖర్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. రామకృష్ణ డా. శ్యామ్ సుందర్, కన్వీనర్ సాయి పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ లో ఉప్పల్ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీ సమస్యలను అడిగి వెంబడే పరిష్కరిస్తారన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,



**తెలంగాణ వీణ / ఉప్పల్** శుక్రవారం ఉదయం వాకింగ్ లో భాగముగా ఉప్పల్ డివిజన్లోని లక్ష్మీనగర్ కాలనీ లో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పర్యటించి కాలనీ లో ప్రదాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు,కాలనీ వాసుల ప్రదాన సమస్య డ్రైనేజ్ సమస్య అని ఎమ్మెల్యే కి వివరించారు,ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ :కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే కాలనీ లో ఉన్న డ్రైనేజ్ సమస్యను శాశ్వతముగ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు,సంబందిత అధికారులతో కుడా మట్లాడారు,త్వరలో పనులు పుర్తి అయ్యేలా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులుపాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

## - సింగరేణి జిఎం పర్సనల్ వెల్ఫేర్ బసవయ్య



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** సమాచార హక్కు చట్టం(ఆర్టిఐ యాక్ట్)-2005 గురించి అవగాహన కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్ కొత్తగూడెం మణుగూరు ఇల్లందు ఏరియాల ప్రజా సమాచార అధికారులకు(పిఐఓ) అదనపు ప్రజా సమాచార అధికారులకు(ఏపిఐఓ) సంబంధిత అధికారులకు సిబ్బందికి శుక్రవారం కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా, విశాఖపట్నం ప్రొఫెసర్ వి.పార్వతీశంచే శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య ఇంచార్జ్ జిఎం(హెచ్ఆర్డి) వి.కృష్ణయ్య హాజరై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ కే.బసవయ్య మాట్లాడుతూ సామాన్యుడు తనకు కావలసిన సమాచారాన్ని ప్రభుత్వ కార్యాలయాలు సంస్థలలో రాబట్టడం కోసం భారత ప్రభుత్వం 2005లో సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి తీసుకువచ్చిందని తెలిపారు. అలాంటి సమాచారం హక్కు చట్టంపై సంబంధిత అధికారులకు ఉద్యోగులకు అవగాహన పెంపొందించెందుకు హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా, విశాఖపట్నం ప్రొఫెసర్ వి.పార్వతీశంచే నిర్వహించే 2 రోజుల శిక్షణా తరగతులలో సమాచార హక్కు చట్టం(ఆర్టిఐ యాక్ట్)-2005 గురించి వివరించే అన్ని అంశాలపై మంచి అవగాహన పెంపొందించుకొని సింగరేణి సంస్థకి సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు దరఖాస్తు చేసుకున్న విషయాలను ఆర్టిఐ చట్టాలకు లోబడి నిర్ణీత గడువు లోగా సమాధానాలు ఏవిధముగా ఇవ్వాలో శిక్షణాలో వివరించటం జరుగుతుందని ఏ విధమయిన సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం వి.పార్వతీశం వి.రాజేశ్వరి ఈ శిక్షణా కార్యక్రమములో సమాచార హక్కు చట్టం(ఆర్టిఐ యాక్ట్)-2005కు సంబంధించిన అన్ని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేస్ స్టడీస్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం(హెచ్ ఆర్డి) వి.కృష్ణయ్య, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, కొత్తగూడెం రీజియన్ ప్రజా సమాచార అధికారులు(పిఐఓ), అదనపు ప్రజా సమాచార అధికారులు(ఏపిఐఓ), సంబంధిత అధికారులు, ఉద్యోగులు హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా టెక్నోనేన్స్ 2024



**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ లో టెక్నోనేన్స్ 2024 ను ప్లాటినం జూబ్లీ వేడుకలో భాగంగా జరుపుకోవడం జరిగింది. ఇది ఎలక్ట్రికల్ విభాగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా గుర్తించబడింది. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. గోపాల్ టి.కె కృష్ణ, పూర్వ విద్యార్థి గోపాల్ టి.కె కృష్ణ 1968 బి.ఇ. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ మరియు కృష్ణా ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ అధ్యక్షుడు, అయోవా స్టేట్, యూఎస్ఏ ముషారఫ్ అలీ ఫరూఖీ, ఐఏఎస్ హైదరాబాద్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ , టి ఎస్ఎస్ పిడిసిఎల్ హైదరాబాద్ ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేయవద్దని బోధిస్తూ మనల్ని మనం నమ్ముకోవడం ఆపవద్దని చెప్పారు. ఈ వేడుకకు అధ్యక్షత వహించిన ఐసి ప్రొఫెసర్ పి.చంద్ర శేఖర్. యుసిఇ ఓ యు ప్రిన్సిపల్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డెవలప్మెంట్ అండ్ యు జి సి సి వ్యవహారాల డీన్ ప్రొ.గడ్డం మల్లేశం మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవార్చుకోవాలని ఎలాంటి సమస్యనయినా పరిష్కరించే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమ సమన్వయకర్తలు హెడ్ ప్రొఫెసర్ ఇ.విద్యా సాగర్, అధ్యాపక ప్రొఫెసర్ బి.మంగు, డా. ఎస్.విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క మేధాశక్తిని ప్రదర్శించడానికి ఇది ఒక వేదికని దీనిద్వారా విద్యార్థులను పరిశోదన మరియు అనేక రంగాలలో వారిని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. యేసురత్నం, ప్రొఫెసర్ సతీష్ కుమార్ మరియు విద్యార్థి సమన్వయకర్తలు ఆర్. అభినవ్ రెడ్డి, ఎం.కార్తికేయ, కె. శ్రీనివాస్ పర్యవేక్షించారు. టెక్నోనేన్స్.. 2024 ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ యొక్క గొప్ప చరిత్రను జరుపుకోవడమే కాకుండా రెండు రోజుల పాటు టెక్నికల్ సింపోజియాకు వేదికగా నిలిచింది.



# మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ పరిచయ కార్యక్రమం



**తెలంగాణ వీణ / ఉప్పల్** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ పరిచయ కార్యక్రమానికి హాజరైన మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్లు, సీనియర్ నేతలు, డివిజన్ అధ్యక్షులు, మహిళ, యువజన నేతలు, ఉద్యమకారులు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు లీడర్ లేదు, క్యాడర్ లేదు, రాగిడి లక్ష్మారెడ్డిని కష్టపడి భారీ మెజారిటీతో గెలించుకుందాం, కాంగ్రెస్ నేతలు వక్ఫ్ భూముల సమస్యకు పరిష్కారం చూపాలి,దళితులు నివసిస్తున్న ప్రాంతాల్లో భూములకు పట్టాలు ఇప్పించాలి, కేసిఆర్, కేటీఆర్ లతోనే తెలంగాణ అభివృద్ధి మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎంపీగా స్థానికుడైన నన్ను గెలిపించండి,కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి శూన్యం, కులాలు, మతాల పేరుతో బీజేపీ ప్రజల మధ్య చిచ్చు పెడుతుంది,కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే పేదల ఇళ్లను కూల్చి వేస్తుంది,నేను మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో ఉన్న,మల్కాజ్ గిరి ఎంపీగా నన్ను ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించండి - బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు,

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్



**తెలంగాణ వీణ / ఉప్పల్** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల విజయం కోసం పని చేయాలని గడ్డం రవికుమార్ కీ సూచించారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సఫలమైందని ప్రజలు పేర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రవికుమార్ వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా అవసరమైన కార్యక్రమాలురూపొందిస్తానని వెల్లడించారు.

# నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ జెండా ఎగర డం ఖాయం

## కౌన్సిలర్ బైరమోని గౌరీ శంకర్



**తెలంగాణ వీణ / అచ్చంపేట.** పార్లమెంట్ ఎన్నికలలో నాగర్కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అచ్చంపేట కౌన్సిలర్ ,కాంగ్రెస్ సీనియర్ నేత భైర మోనిగౌరీ శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నీ ప్రజలతోకాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి దాదాపు మూడు దశాబ్దాల కాలంగా సత్సంబంధాలు కలిగి ఉన్నాదాని, మల్లు రవికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణులలోఉత్సాహం రెట్టింపు అయిందన్నారు.

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచనల మేరకు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించి పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లను అడగాలని పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని అన్నారు .కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకునే శక్తి ఏ పార్టీకి లేదన్నారు.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ సీటు గెలిపించి ముఖ్యమంత్రికి బహుమతి గా ఇవ్వాలి

## కూకట్ పల్లి ఇంఛార్జ్ ..బండి రమేష్



**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...** మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యారని, అలాంటి మల్కాజ్గిరి పార్లమెంటు సీటును మరోసారి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం, శుక్రవారం బోయిన్పల్లిలోని జయలక్ష్మి గార్డెన్స్ లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరగాలంటే అభివృద్ధి కుంటు పడకుండా ఉండాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నెల రోజులోనే కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి 159 ఎకరాల కంటోన్మెంట్ భూమిని రాష్ట్ర అవసరాలకు వినియోగించుకునేలా ఒప్పించడం గొప్ప విషయం అన్నారు. 38 లక్షల ఓటర్లు ఉన్న మల్కాజి గిరి పార్లమెంటు సీటు గెలవాలంటే కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు కావాలంటే ఖచ్చితంగా రాష్ట్రం నుంచి ముందుగా గెలవాల్సిన సీటు మల్కాజ్ గిరి అని అన్నారు, అలాగే పార్టీలో పనిచేసే కార్యకర్తలు అందరిని గుర్తించి పార్టీ పరంగా ప్రభుత్వపరంగా తగిన గుర్తింపునివ్వాలని రాష్ట్ర నాయకత్వానికి బండిరమేష్ సూచించారు.

# టి ఎక్స హాస్పిటల్స్ - సెకండ్ హార్ట్ ఎమర్జెన్సీ రిలీఫ్ సెంటర్ ( ఈఎమ్ఆర్ ) ప్రారంభించబడింది, స్విఫ్ట్ ఎక్స్పర్ట్ ఎమర్జెన్సీ కేర్,



**తెలంగాణ వీణ / ఉప్పల్** శుక్రవారం టి ఎక్స్ హాస్పిటల్స్ %ఉ% సెకండ్ హార్ట్ ఎమర్జెన్సీ రిలీఫ్ సెంటర్ ( ఈఎంఆర్ ) యొక్క గ్రాండ్ ప్రారంభోత్స వంతో అత్యవసర వైద్య సంరక్షణలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డా.సి.కె.వెంకటేశ్వర్లు, డివిజనల్ రైల్వే మేనేజర్, లోకేష్ విష్ణోయ్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.కె.అనురాధతో సహా ప్రముఖులు హాజరయ్యి, అందుబాటు ప్రావీణ్యతతో కూడిన అత్యవసర వైద్య సేవల ప్రాముఖ్యతను తెలియజేసారు. ప్రారంభోత్సవ వేడుకలో, అత్యవసర సమయాల్లో పునరుజ్జీవనం, ప్రథమ చికిత్స, గాయాల నిర్వహణతో సహా కీలకమైన సహాయాన్ని అందించడంలో ఈఎంఆర్ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు . డాక్టర్ సి కె వెంకటేశ్వర్లు డాక్టర్ అనురాధ వంటి , అనుభజ్ఞులైన వైద్యుల తో అత్యవసర వైద్య అవసరాలనుసమర్ధవంతంగా అందించడానికి ఈఎమ్ఆర్ కేంద్రాలు ఉపయోగబడతాయి అని తెలిపారు.ఈ సందర్భంగా టిఎక్స్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ కీర్తికర్ రెడ్డి మాట్లాడుతూ, ఎటువంటి అత్యవసర పరిస్థితికైనా నిరాడంబరమైన సహాయాన్ని అందజేస్తూ అంకితభావంతో కూడిన వైద్య నిపుణుల బృందంతో 24 గంటలూ ఈఎంఆర్ సదుపాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఏ యొక్క వేణు గోపాల్తో కలిసి నిర్వహించబడిన ఈ కార్యక్రమం సమాజ సేవ దాతృత్వ స్ఫూర్తికి ఉదాహరణ. శ్రీకాంత్ వొడ్నాల సద్భావన సేవ యొక్క సామూహిక భావాన్ని ప్రతిబింబిస్తూ సమాజానికి సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బాలాజీ కాచిగూడ స్టేషన్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, స్టేషన్ హెల్త్ ఇన్స్పెక్టర్ టి ఎక్స్ హాస్పిటల్స్ కాచిగూడ శాఖ కార్య నిర్వహణ అధికారి , అంకితభావంతో పనిచేసే సిబ్బంది యొక్క అమూల్యమైన సహకారం, ఈ కీలకమైన ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం విజయవంతం

# జలమండలిలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన పురపాలక శాఖ ముఖ్య కార్యద్శి దానకిశోర్

### నేటి నుంచి 28 వరకు అవగాహన కార్యక్రమాలు

### నగరంలో తాగునీటికి కొరత లేదు

### - ఎండీ సుదర్శన్ రెడ్డి

**తెలంగాణవీణ,హైదరాబాద్ సిటీబ్యూరో**

జలమండలిలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాయంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి.. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిశోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. “ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ “ సర్వే యాప్, నేటి నుంచి ఈ నెల 28 వరకు నిర్వహించనున్న అవగాహనా కార్యక్రమాలకు సంబంధించి కరపత్రాల్ని ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైకోర్టు ఆదేశాల మేరకు నగరంలో ఇంకుడు గుంతలపై సర్వే చేపట్టాలన్నారు. ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేయాలని అధికారుల్ని ఆదేశించారు. వీటి తనిఖీ కోసం నోడల్ ఆఫీసర్లను నియమించాలన్నారు. వీరంతా ఎప్పటికప్పుడు తనిఖీను పర్యవేక్షించాలని సూచించారు.

ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. మన జీవితంలో నీరు ఎంతో ప్రాముఖ్యమైందన్నారు. హైదరాబాద్ నగరంలో ఎలాంటి నీటి కొరత లేదని పునరుద్ఘాటించారు. గతంలో సరఫరా చేసిన దాని కంటే.. ప్రస్తుతం అదనంగా 7 ఎంజీడీల నీరు అందిస్తున్నామని వెల్లడించారు. అవసరమైతే మరో 10 ఎంజీడీల నీరు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అందువల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

రాబోయే రెండేళ్ల వరకు తాగునీటి ఎద్దడి లేకుండా నగరానికి సరిపడా నీటిని తరలించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. నగరంలో నేటి నుంచి 28 వరకు.. నీటి నీటి విలువ పౌరులకు తెలిపేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో పలు స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యమవుతున్నట్లు వివరించారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ మాట్లాడుతూ.. నీరు అనేది పరిమితమైన వనరు అన్నారు. అలాంటి ముఖ్యమైన వనరును అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ, వాడకంలో అప్రమత్తంగా ఉండకపోతే.. నీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. భవిష్యత్తులో నీటిని సంరక్షించకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, ఆస్కి అధ్యాపకురాలు స్నేహలత, సీజీఎంలు, జీఎంలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.







## 29న దేశీయ మార్కెట్లోకి టెక్నో పొవా 6ప్రో 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



**న్యూఢిల్లీ :**ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో భారత్ మార్కెట్లోకి ఈ నెల 29న తన టెక్నో6 ప్రో 5జీ ఫోన్ ఆవిష్కరించనున్నది. గత నెలలో బార్సిలోనాలో జరిగిన మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ)లో టెక్నో పొవా 6ప్రో 5జీ ఫోన్‌ను తొలుత రిలీజ్ చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 6080 ఎస్వోసీ, 12 జీబీ ర్యామ్, 70 వాట్ల చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, 108-మెగా పిక్సెల్స్ సెన్సర్ ప్రైమరీ కెమెరాతోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. ఈ ఫోన్ కామెట్ గ్రీన్, మీటరైట్ గ్రే రంగుల్లో లభిస్తుంది.టెక్నో పోవా6 ప్రో ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హెచ్ఐఓఎస్ 14 వర్షన్‌పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 2160 హెర్ట్జ్ పీడబ్ల్యూఎం డిమ్మింగ్ తోపాటు 6.78 అంగుళాల ఫుల్ హెచ్డీం అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. 12జీబీ ర్యామ్‌తోపాటు 256 జీబీ స్టోరేజీ కెపాసిటీ ఉంటుంది. ర్యామ్ కెపాసిటీని వర్చువల్‌గా 24 జీబీ ర్యామ్ వరకూ పొడిగించొచ్చు.108-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ తోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ ఉంటది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సె ల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. డోల్బీ అట్మోస్ స్పాషియల్ సౌండ్, డైనమిక్ మినీ ఎల్ఈడీ లైటింగ్ ఆన్ రేర్ ప్యానెల్ ఉంటాయి. 70వాట్ల చార్జింగ్, 10వాట్ల రివర్స్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఇక గతేడాది ఆవిష్కరించిన టెక్నో పొ వా 5ప్రో 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.14,999 పలికింది.

## 5000ఎంఏహెచ్ బ్యాటరీతో లావా లాంఛ్..ధర ఎంతంటే..!




**న్యూఢిల్లీ :**దేశీ మార్కెట్‌లో లావా న్యూ స్మార్ట్‌ఫోన్‌ను లాంఛ్ చేసింది. లావా %ూ%2 పేరుతో నూతన స్మార్ట్‌ఫోన్‌ను లాంఛ్ చేసింది. ఈ సెగ్మెంట్‌లో ఈ స్మార్ట్‌ఫోన్‌ను లావా ఫాస్టెస్ట్ ఫోన్‌గా చెబుతోంది. యూనిసోక్ ప్రాసెసర్, 50 ఎంపీ సెటప్, బాటమ్ ఫైరింగ్ స్పీకర్, టైప్ సీ యూఎస్‌బీ కేబుల్‌తో 18డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్, స్టాక్ అండ్రాయిడ్ 13, ఫేస్ అన్‌లాక్ వంటి ఫీచర్లతో ఈ స్మార్ట్‌ఫోన్ కస్టమర్ల ముందుకొచ్చింది.ఇక 5000ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యంతో పాటు మెరుగైన ఫీచర్లు ఆకట్టుకుంటాయని లావా పేర్కొంది. తమ స్మార్ట్‌ఫోన్లు స్టైల్‌తో పాటు మెరుగైన పనితీరుతో ఉండాలని ముఖ్యంగా యువ కస్టమర్లు కోరుకుంటారని, అలాంటి వారి కోసం అత్యాధునిక ఫీచర్లతో తాము లావా %ూ%2ను లాంఛ్ చేశామని లావా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రోడక్ట్ హెడ్ సుమిత్ సింగ్ వెల్లడించారు.50 ఎంపీ డ్యూయల్ ఏఐ కెమెరా ఆధునిక కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఆల్ ఇన్ వన్ సొల్యూషన్‌గా ఆకట్టుకుంటుందని లావా ఫీచర్లను వెల్లడిస్తూ సింగ్ పేర్కొన్నారు. ఇక లావా ధర రూ. 8999 కాగా ప్రారంభ ఆఫర్ కింద రూ. 7999 నుంచి అందుబాటులో ఉంటుంది.

## స్టాక్స్‌కు ఫెడ్ కిక్కు.. భారీ లాభాల్లో దేశీయ మార్కెట్లు



**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఈ ఏడాది వడ్డీరేట్లను మూడుసార్లు తగ్గించనుందన్న అంచనాలు.. మదుపరుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ క్రమంలోనే ఉదయం ఆరంభం నుంచీ సూచీలు పరుగులు పెట్టాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 539.50 పాయింట్లు లేదా 0.75 శాతం ఎగిసి 72,641.19 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 780.77 పాయింట్లు పెరిగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 172.85 పాయింట్లు లేదా 0.79 శాతం ఎగబాకి 22వేల స్థాయికి ఎగువన 22,011.95 వద్ద స్థిరపడింది. బుధవారం మార్కెట్లు లాభాల్లోనే ముగిసిన విషయం తెలిసిందే.రూ.6 లక్షల కోట్లు జూమ్..స్టాక్ మార్కెట్ల ర్యాలీతో ఈ ఒక్కరోజే బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.5.72 లక్షల కోట్లు ఎగబాకింది. రూ.5,72,752.79 కోట్లు అందిపుచ్చుకుని రూ.3,79,85,669.12 కోట్లకు చేరింది.

## వచ్చే నెల 1 నుంచి కియా కార్లు మరింత ప్రియం



**న్యూఢిల్లీ :** వచ్చే నెల 1 నుంచి తమ వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు కియా ఇండియా గురువారం ప్రకటించింది. కమోడిటీ ఉత్పత్తుల ధరలు పెరగడం, సరఫరా వ్యవస్థలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించడానికి సెల్టోస్,
సోనెట్, కారెన్స్ వాహన ధరలను పెంచకతప్పడం లేదని కియా ఇండియా నేషనల్ సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ హర్దీప్ సింగ్ తెలిపారు.కమోడిటీ ఉత్పత్తుల ధరలు నిరాటంకంగా పెరుగుతుండటం, ఎక్స్ఛేంజ్ రేట్లలో హెచ్చుతగ్గుదలు, ఉత్పత్తి వ్యయం అధికమవడం వల్లనే కొనుగోలుదారులపై భారం మోపాల్సి వస్తున్నదని పేర్కొంది. ఇప్పటి వరకు సంస్థ 11 లక్షల వాహనాలను దేశీయంగా విక్రయించింది.

# భారత్‌లో ఏఐ భవితవ్యంపై నీలినీడలు

### : వెంటాడుతున్న నిధుల సమస్య

**న్యూఢిల్లీ :**భారత్‌లో ఏఐ భవితవ్యంపై నీలినీడలు పరచుకున్నాయని ఇక్కడ సొంత ఏఐ కంపెనీని ప్రారంభించాలని ప్రయత్నిస్తున్న గూగుల్ మాజీ ఉద్యోగి గౌరవ్ అగర్వాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు టెక్ కంపెనీలు, టెక్ నిపుణులు, స్టార్టప్ గురువులు, వెంచర్ క్యాపిటలిస్టులు, పరిశ్రమ వ్యక్తులు భారత్‌లో ఏఐ విప్లవంలో భాగస్వాములయ్యేందుకు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో గౌరవ్ అగర్వాల్ వ్యాఖ్యలు కలకలం రేపాయి.గౌరవ్ భారత్‌లో సొంత ఏఐ కంపెనీ అనసాస్ ల్యాబ్స్‌ను లాంఛ్ చేసేందుకు కసరత్తు సాగిస్తున్నారు. భారత్‌లో ఏఐ ప్రస్థానం ఏమంత సులభం కాదని గౌరవ్ ట్వీట్ సంకేతాలు పంపుతోంది. భారత్‌లో ఏఐ రీసెర్చి కంపెనీ ప్రారంభించేందుకు గూగుల్‌ను వీడిన ఏడు నెలలవుతోందని పలు కారణాలతో తన సాహసాన్ని కుదించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేశారు. ఏఐ రేస్‌లో అమెరికా, చైనాను అందుకోవడానికి భారత్ ఎదుట భారీ సవాళ్లున్నాయని గౌరవ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ చెప్పుకొచ్చారు.ఓ దశలో భారత్‌లో ఏఐ భవిష్యత్ అంధకారమేనని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌లో ఏఐ కంపెనీని స్థాపించేందుకు గత ఏడాది ఆగస్ట్‌లో గూగుల్ నుంచి బయటకు వచ్చిన తర్వాత తనకు ఎదురైన అనుభవాలను గౌరవ్ వివరించారు. నిధుల సమస్యతో పాటు పలు అంశాలు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. మార్కెట్‌లో నిధులు పుష్కలంగా ఉన్నా ఓపెన్ఏఐ సహా ఇతర సిలికాన్ వ్యాలీ కంపెనీల తరహాలో డీప్ ఏఐ వర్క్ చేపట్టే కంపెనీల్లో పెట్టుబడి



పెట్టేందుకు ఏ ఒక్కరూ ఆసక్తి చూపడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెరికన్ కంపెనీలు సృష్టించిన ఎల్ఎల్ఎం (లార్జ్ లాంగ్వేజ్ మోడల్)పై ఓ లేబుల్ వేసే కంపెనీల్లోకి మాత్రం నిధుల ప్రవాహం వెల్లువెత్తుతోందని గౌరవ్ పెదవివిరిచారు.

# పసిడి.. పరుగో పరుగు బంగారం ధర ఒక్కసారిగా ఎగిసింది

**న్యూఢిల్లీ :** బంగారం ధర ఒక్కసారిగా ఎగిసింది. దీంతో గురువారం మరో సరికొత్త స్థాయికి చేరింది. ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,130 ఎగబాకి ఆల్‌టైమ్ హైని తాకింది. మునుపెన్నడూ లేనివిధంగా రూ.67, 450 వద్ద నిలిచింది. హైదరాబాద్‌లోనూ రూ.1,090 పుంజుకొని రూ.67,420 వద్ద ఉన్నది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్.. ఈ ఏడాది వడ్డీరేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు బలంగా ఉన్న నేపథ్యంలో మదుపరులు తమ పెట్టుబడులను గోల్డ్‌వైపునకు మళ్లిస్తున్నారు. ఏవైనా ఒడుదొడుకుల నుంచి తమ ఇన్వెస్ట్‌మెంట్లకు రక్షణగా గోల్డ్‌నే ఎంచుకుంటు న్నారు మరి. ఈ క్రమంలోనే రేట్లు ఇంతలా పెరిగాయని మార్కెట్ నిపుణులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.గ్లోబల్ మార్కెట్‌లో..అంతర్జాతీయ మార్కెట్లల ోనూ పుత్తడి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఔన్సు 2,202 డాలర్లు పలికింది. ఒక్కరోజే ఏకంగా 48 డాలర్లు పెరగడం విశేషం. అయితే భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలకుతోడు ఆయా



దేశాల సెంట్రల్ బ్యాంకులు గోల్డ్‌ను విపరీతంగా కొనేస్తుండటం కూడా ఇందుకు కారణమని ట్రేడర్లు అభిప్రాయపడుతున్నారు. భారతీయ మార్కెట్‌పైనా ఈ ప్రభావం ఉన్నదని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ రిసెర్చ్ అనలిస్ట్ దిలీప్ పామర్ అన్నారు.వెండి ధగధగలుబంగారంతోపాటు వెండి రేట్లూ ఎగిశాయి. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,100 పెరిగి రూ.77,750ని చేరింది. హైదరాబాద్‌లోనైతే ఇది రూ.78, 500లుగా నమోదైంది. బుధవారంతో పోల్చితే రూ.1,500 ఎగిసింది. సాధారణ వినియోగదారులతోపాటు పరిశ్రమల నుంచీ పెరిగిన డిమాండే ఇందుకు కారణం అంటున్నారు. అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు వెండి 25.51 డాలర్లకు చేరింది.ఫ్యూచర్‌లోనూ రికార్డులు..బంగారం ధరలు ఫ్యూచర్ మార్కెట్‌లోనూ రికార్డులు సృష్టించాయి. ఏప్రిల్ డెలివరీకిగాను 10 గ్రాములు రూ.1,014 లేదా 1.54 శాతం పెరిగి రూ.66,764 పలికింది. ఈ మేరకు 12,067 లాట్లలో బిజినెస్ జరిగింది. స్పాట్ మార్కెట్‌లో రికార్డు ధరలు ప్రభావితం చేసినట్టు మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి.
న్యూయార్క్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సు 2,228.60 డాలర్లుగా నమోదైంది. మరో వైపు వెండి ధరలూ ఫ్యూచర్ మార్కెట్‌లో పెరిగాయి. మే నెల డెలివరీకిగాను కిలో రూ.1,222 లేదా 1.62 శాతం ఎగిసి రూ.76,535 పలికింది. ఈ మేరకు 26,504 లాట్లలో లావా దేవీలు జరిగాయి.

# ఎట్టకేలకు మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన డీఎంకే నేత పొన్ముడి..

**తమిళనాడు :**తమిళనాడుకు చెందిన డీఎంకే నేత పొన్ముడి ఎట్టకేలకు మంత్రిగా ప్రమాణం చేశారు. పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు నిరాకరిస్తూ వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టడంతో దిగొచ్చారు. శుక్రవారం సాయంత్రం ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో పొన్ముడికి గతంలో జైలుశిక్ష పడింది. దాంతో ఆయన ఎమ్మెల్యే సభ్యత్వం రద్దయింది. తమిళనాడు హైకోర్టు మూడేళ్ల జైలుశిక్ష విధించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పొన్ముడి సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. సర్వోన్నత న్యాయస్థానం ఆయనకు హైకోర్టు విధించిన శిక్షను నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాంతో పొన్ముడి ఎమ్మెల్యేగా కొనసాగుతారని తమిళనాడు స్పీకర్ ప్రకటించారు.ఆ వెంటనే సీఎం స్టాలిన్ పొన్ముడి పేరును మంత్రిగా సిఫారసు చేశారు. అయితే అందుకు గవర్నర్ నిరాకరించారు. దాంతో స్టాలిన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. స్టాలిన్ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. గవర్నర్ ఆర్ఎన్ రవికి గురువారం చీవాట్లు పెట్టింది. తాము ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం సాయంత్రం లోపు పొన్ముడిని మంత్రిగా నియమించడంపై నిర్ణయం తీసుకోవాలని డెడ్‌లైన్ పెట్టింది.దాంతో గవర్నర్ ఆర్ఎన్ రవి దిగొచ్చారు. పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు సమ్మతి తెలిపారు. కోర్టు తీర్పును ధిక్కరించాలనే ఉద్దేశం తనకు లేదని చెప్పారు. గత పరిణామాల ఆధారంగానే తాను పొన్ముడితో మంత్రిగా ప్రమాణం చేయించలేదని వివరణ ఇచ్చారు. గవర్నర్ ఆర్ఎన్ రవి పొన్ముడితో




మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.

# హిమాచల్‌లో కాంగ్రెస్ సర్కారుపై నీలినీడలు.. రాజీనామా చేసి బీజేపీలో చేరిన ముగ్గురు ఇండిపెండెంట్‌లు..!

**హిమాచల్‌ప్రదేశ్ :** హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నీలినీడలు కమ్ముతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల సందర్భంగా పార్టీ విప్‌ను ధిక్కరించి ఎన్డీఏ అభ్యర్థికి ఓటువేశారు. ప్రతిపక్ష బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు చేశారు. దాంతో హిమాచల్ స్పీకర్ ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు.ఇటీవల షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ఆ ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 68 స్థానాలకుగాను 40 స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మ్యాజిక్ ఫిగర్‌కు కేవలం 6 సీట్లు ఎక్కువగా కాంగ్రెస్‌కు వచ్చాయి. ఈ క్రమంలో బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసింది.అందులో భాగంగానే ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి అనర్హత వేటుకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కి 34 మందితో బొటాబొటీ మెజారిటీ మాత్రమే ఉన్నది. మరో ఎమ్మెల్యే చేజారినా హిమాచల్‌లో కాంగ్రెస్ సర్కారు



# అవినీతి వ్యతిరేకతతో

# అందలం ఎక్కిన కేజ్రీ !

జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌కు జరిగిన అవమానమే ఇప్పుడు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు జరిగింది. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఓ కేసులో ఇడి అరెస్ట్ చేయడంతో సిఎం పదవి కోల్పోయారు. ఆయన ముందే మేల్కొని..ఎన్‌డిఎలో చేరివుంటే ముప్పు తప్పేది. అసోం సిఎం హిమంత బిశ్వ శర్మను అడిగివుంటే సలహా ఇచ్చివుండేవారేమో... అలాకాకుండా ఎవరికి వారు మోడీని ఢీకొంటామంటే..ఏదో ఒక అవినీతి కేసులో అరెస్ట్ కాక తప్పదని హేమంత్ సోరెన్, కేజ్రీవాల్‌ల విషయంలో స్పష్టమయ్యింది. కేజ్రీవాల్‌కు కూడా

లిక్కర్ ేసు మెడకు చుట్టుకుంది. అన్నా హజారే స్ఫూర్తితో అవినీతి రహిత పాలన అంటూ ఓ అలలా దూసుకు వచ్చిన కేజ్రీవాల్ అవినీతి చట్రంలో ఇరుక్కుపోవడం దారుణం కాక మరోటి కాదు. అవినీతికి వ్యతిరేకంగా.. సుపరిపాలన అందిచడమే లక్ష్యంగా.. అన్నాహజారే ఉద్యమంలోంచి పుట్టిన పార్టీగా దేశ ప్రజల దృష్టిలో ఆకట్టుకుంది. చీపురు గుర్తు ఊడ్చేస్తుందని భావించారు. సామాన్యుడి పార్టీగా అవతరించి దేశ రాజకీయాల్లో సంచలనాలు సృష్టించింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఢిల్లీలో మూడుసార్లు అధికారంలోకి వచ్చి పట్టు సాధించిన తర్వాత పంజాబ్‌లో అనూహ్య విజయం సాధించి అధికారాన్ని దక్కించుకుంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో 12.92 శాతం ఓట్లు, ఐదు ఎమ్మెల్యేలను గెలిచి బీజేపీకి సవాల్ విసిరే స్థాయికి చేరింది. గోవాలో గణనీయ ఫలితాలను అందుకున్నది. జాతీయ పార్టీగా గుర్తింపు సాధించి బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా ఎదిగే ప్రయత్నాల్లో ఉంది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీకి ఆమ్ ఆద్మీ పార్టీ కొరకరాని కొయ్యగా మారిపోయింది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఢిల్లీలో చిత్తుగా ఓడించింది. ఈ నేపథ్యంలో ఆమ్‌ఆద్మీ పార్టీని బీజేపీ పెద్దలు లక్ష్యంగా చేసుకున్నారనే వాదన బలంగా వినిపిస్తున్నది. ఆప్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగానే కేంద్రంలోని పెద్దలు పావులు కదుపుతున్నారని, ఈ దిశగానే దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారనే ఆరోపణ ఉంది. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే ఆప్ ఏర్పడ్డ తరవాత ఢిల్లీలో,పంజాబ్‌లో చరిత్ర సృష్టించారు. అతి తక్కువ సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దేశం మొత్తం పార్టీని విస్తరించేందుకు ఆప్ అధినేత కేజీ్రవాల్ అడుగులు వేస్తూ వచ్చారు. ప్రాంతీయ పార్టీగా ప్రారంభమై.. తక్కువ కాలంలో జాతీయపార్టీగా ఎదిగింది. పంజాబ్‌లోనూ అధికారం చేపట్టింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో ఎంత వేగంగా ప్రజలను ఆకట్టుకుందో.. అంతే వేగంగా అవినీతి ఆరోపణల్లో ఆ పార్టీ కూరుకుపోయింది. అధఃపాతాళానికి పోయిందనే చెప్పాలి. నిక్కచ్చిగా ఉండివుంటే కేజ్రీవాల్ ప్రత్యామ్నాయ నేతగా ఎదిగి ఉండేవారు. ఎన్‌డిఎలో చేరినా మంచి అవకాశాలు ఉండేవి. కానీ మొండితనం, ఎవరు చెప్పినా వినని తత్వం, కాంగ్రెస్ పంచన చేరడం వంటివి కూడా ఆయనకు ఓ రకంగా మైనస్‌గా మారాయనే చెప్పాలి. ఇకపోతే లిక్కర్ కేసుతో పాటు, పటు కేసుల్లో ప్రస్తుతం ఆప్ సీనియర్ నేతలంతా జైల్లో ఉన్నారు. పార్టీ అధినేత అరవింద్ కేజీ్రవాల్ పరిస్థితి కూడా అక్కడికే దారితీసింది. లిక్కర్ కేసులో ఇప్పటి వరకు ఇడి సమన్లను ఖాతరు చేయకుండా వచ్చారు. అనూహ్యంగా హైకోర్టు అరెస్టును అడ్డుకోలేమంటూ ఉత్తర్వులు ఇవ్వడంతో గురువారం రాత్రి కేజీ్రవాల్‌ను ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్ చేసింది. న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టిన తరవాత రిమాండ్ విధిస్తే జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి తప్పకపోచ్చు. ఈడీ అరెస్ట్ నుంచి ఉపశమనం పొందేందుకు కేజీ్రవాల్ చివరి వరకు ప్రయత్నించారు. 9 సార్లు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసినా



విచారణకు హాజరుకాలేదు. రాజకీయ కుట్రలో ఈడీ పావుగా మారిందని ఆప్ ఆరోపిస్తూ వస్తోంది. చివరికి అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చిన గంటల వ్యవధిలో ఈడీ అధికారులు కేజీ్రవాల్‌ను అరెస్ట్ చేశారు.

పలు కేసుల్లో ఆప్ కీలక నేతలు ఇప్పటికే అరెస్ట్ అయి ఏళ్ల తరబడి జైల్లోనే ఉన్నారు. ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీలో అతిషి, రాఘవ్ చద్దా, గోపాల్ రాయ్, సౌరభ్ భరద్వాజ్‌తో సహా మరికొందరు నేతలు మాత్రమే గుర్తింపు గల ముఖాలుగా కనిపిస్తున్నాయి. అయితే ఢిల్లీలో మినహా దేశ వ్యాప్తంగా ప్రభావం చూపే నాయకులు అయితే పెద్దగా లేరనే చెప్పుకోవాలి. ఆప్ ఏర్పాటుకు అన్నా హజారే ఉద్యమంలోనే పునాది పడింది. అరవింద్ కేజీ్రవాల్‌తో పాటు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, కుమార్ విశ్వాస్ వంటివాళ్లు పార్టీ ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్, సంజయ్ సింగ్, సోమనాథ్ భారతి, అతిషి, రాఘవ్ చద్దా, సౌరభ్ భరద్వాజ్ వంటి నేతలు అరవింద్ కేజీ్రవాల్‌కు అండగా నిలిచారు. కుమార్ విశ్వాస్ లాంటి వారు వెనక్కి వెళ్లారు. దేశ ప్రజలు వీరిపై విశ్వాసం ఉంచారు. దీంతో ఆ పార్టీకి దేశ, విదేశాల నుంచి భారీగా నిధులు వచ్చాయి. ఫలితంగా ఢిల్లీలో అరవింద్ కేజీ్రవాల్ వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. అయితే పార్టీ అధినేత అరవింద్ కేజీ్రవాల్ వ్యవహార శైలి, ఆయన విధానాలపట్ల అసంతృప్తితో కొందరు నేతలు పార్టీని వీడారు. ప్రశాంత్ భూషణ్, కుమార్ విశ్వాస్, జర్నలిస్ట్ అశుతోష్ వంటివారు పార్టీని వీడారు. ఆ తర్వాత ఆప్ అన్ని రాజకీయ పార్టీల వంటిదేననే అభిప్రాయం ప్రజల్లో బలంగా నాటుకుంది. అవినీతికి వ్యతిరేకంగా అడుగుల వేసినా చివరకు అన్నా హజారే కూడా ఆ పార్టీని ఈసడించుకున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ వెలుగులోకి రావడంతో ఆ పార్టీకి అది మాయని మచ్చగా మారింది. ఇప్పుడు అన్నా హజారే అండ కూడా ఆపార్టీకి కానీ, కేజ్రీవాల్‌కు కాని లేదు. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో బలంగా ఎదిగిన ఆప్.. అవే అవినీతి ఆరోపణల్లో కూరుకుపోవడం దారుణం కాక మరోటి కాదు. అవినీతి ఆరోపణలతో మొదట సోమనాథ్ భారతిని, ఆ తర్వాత సత్యేందర్ జైన్ జైలుకు వెళ్లారు. ఆ తర్వాత ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజీ్రవాల్ కుడిభుజంగా ఉన్న మనీష్ సిసోడియా తీహార్ జైలులో ఉన్నారు. ప్రస్తుతం అరవింద్ కేజీ్రవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఈ క్రమంలో ఓ రకంగా చెప్పాలంటే బిజెపి వ్యూహం ప్రకారం పావులు కదిపిందనే చెప్పాలి.

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్



**పెద్దపల్లి :** పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్ ఆధ్వర్యంలో చందపల్లి మినీ హైడ్రాలిక్ పవర్ ప్లాంట్ 1.5%వీఔ% ఉత్పత్తి సామర్థ్యం గల కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా ఎలక్ట్రికల్ విభాగంలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం మరియు డిప్లమా తృతీయ సంవత్సరం విద్యార్థులకు పవర్ జనరేషన్ పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా %ూజు% వాణి విద్యార్థులకు అవగాహన కల్పించారు. హైడ్రాలిక్ పవర్ ప్లాంట్ గల కంట్రోల్ సిస్టమ్ ని పర్యవేక్షించే విధానం మరియు ప్రస్తుతం టిప్లి చదువుతున్న విద్యార్థులకు రానున్న కాలంలో ఉద్యోగ అవకాశాల గురించి మరియు వాటి యొక్క ఆవశ్యకత తెలియజేశారు. ఈసందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ %ణతీ%. అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించాలని ఉద్దేశం కొద్దీ తమ యొక్క కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి గారు కార్యచరణలో విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్స్ ఏర్పాటు చేస్తూ విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తూ విద్యార్థులలో ప్రాక్టికల్ నాలెడ్జ అందించే విధంగా ప్రోత్సహిస్తున్నామని తద్వారా ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు సులువుగా ఉద్యోగ అవకాశాలు పొందడం కొరకు తోడ్పడుతుందని, ప్రతి ఒక్క విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కార్యక్రమాలు రానున్న కాలంలో రూపొందిస్తామని, యొక్క విషయాన్ని పెద్ద పెల్లి లో ఉన్న తల్లిదండ్రులు గమనించి తమ యొక్క పిల్లలను ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో చేర్పించి ఉజ్జల భవిష్యత్తు పొందడం కొరకు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ %ణతీ%. అశోక్ కుమార్, ప్రిన్సిపల్ మని గణేష %జుజుజు% విభాగం అధిపతి డాక్టర్ నటరాజన్, చొప్పరి వంశీ పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువుల తో భూమి సారవంతంగా మారుతుంది



**శామీర్ పేట, మార్చి 22** : సేంద్రియ ఎరువుల తో భూమి సారవంతంగా మారుతుందని రాజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు (ఏడిఏ) ఆదిలక్ష్మి అన్నారు. శుక్రవారం శామీర్ పేట మండలం అలియాబాద్ పరిధిలోని రైతు వేదికలో సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసానిక ఎరువులు వాడితే నేల సారవంతం కోల్పోతుందని తెలిపారు. సేంద్రియ ఎరువులను వాడితే నేల సారవంతం పెరగడంతో పాటు అధిక దిగుబడును లభిస్తాయని చెప్పారు. రైతులు ఆవులను పెంచుకొని వాటి పేడ, మూత్రాన్ని పంటలకు ఉపయోగించుకుంటే మంచి లాభాలు వస్తాయని సూచించారు. మన చుట్టూ పెరుగుతున్న చెట్ల ఆకులతో కషాయాలు తయారు చేసుకుని పంటలను, భూమిని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తారనాధికారి రవి యాదవ్, ఎఫ్ ఎస్ సి ఎస్ క్లార్క్ విజయ్ కుమార్, రైతులు జగన్మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుంట మల్లేష్, బిక్షపతి, మల్లేష్, వీరయ్య గౌడ్, కొండల్ రెడ్డి, కిట్టు రెడ్డి, కొంగ నాగులు, కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, కృష్ణ, మలేష్ యాదవ్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు రూ. 20వేల ఆర్థిక సాయం

**శామీర్ పేట, మార్చి 22** : కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్న యువకుడికి రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని తుంకి రమేష్ అందజేశారు. శుక్రవారం శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామానికి చెందిన వల్లపు కరుణాకర్ రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర అవస్థలు



పడుతున్నాడు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం తుంకి రమేష్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తుంకి రమేష్ మాట్లాడుతూ చిన్న వయసులో కిడ్నీలు పాడవడంతో వైద్య ఖర్చులకు కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో తన వంతు సహాయంగా రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు చెప్పారు. ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబాన్ని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆదుకొని మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్బ గౌని వీరయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యురాలు కోడూరి నర్మదా తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడితో బాలుడు మృతి



**శామీర్ పేట, మార్చి 22** : కుక్కలు దాడి చేయగా తీవ్ర గాయాలైన బాలుడు శుక్రవారం మృతి చెందాడు. మండల కేంద్రం శామీర్ పేట పెద్దమ్మ కాలనీలో నివాసముంటున్న బాలు మేస్త్రి పని చేస్తూ జీవిస్తున్నాడు. ఆయనకు ఇద్దరు అబ్బాయిలు, ఒక పాప ఉన్నారు. ఈనెల 19న బాలు పెద్ద కుమారుడైన ప్రవీణ్ (11) పై కుక్కలు దాడి చేశాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ప్రవీణ్ నగరంలోని ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం మృతి చెందాడు. కుక్కలు విచ్చల విడిగా సైరవిహారం చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజలను కుక్కల బెడద నుంచి రక్షించాలని కోరుతున్నారు.

## కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆప్‌ను నడిపేదెవరు?

**న్యూఢిల్లీ,మార్చి22:** ఆప్‌ను నడిపించేదెవరు అన్న ప్రశ్న ఇప్పుడు ఉదయిస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆ పార్టీని ముందుకు తీసుకుని వెళ్లేదెవరని చర్చ సాగుతోంది. అలాగే ఢిల్లీ సిఎంగా ఎవరుంటారన్నది కూడా ఆ పార్టీలో ప్రధాన సమస్యగా మారనుంది. మనీష్ సిసోడియా జైలుకు వెళ్లిన తర్వాత ఢిల్లీ ప్రభుత్వంలో అతిషి కీలక నేతగా మారారు. ఓ విధంగా చెప్పాలంటే పార్టీలో ఆమె నెంబర్ టూ అయ్యారు. రాఘవ్ చద్దా గోపాల్ రాయ్, సౌరభ్ భరద్వాజ్ వంటి నేతలు ప్రస్తుతం ఆప్‌లో ముఖ్య నేతలుగా ఉన్నారు. గోపాల్ రాయ్ కేజీ్రవాల్‌కు అత్యంత నమ్మకస్తునిగా ఉన్నారు. కేజీ్రవాల్ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో జైలుకు వెళితే ఆప్ పరిస్థితి ఎలా ఉండబోతుందనే చర్చ ప్రస్తుతం జరుగుతోంది. కేజీ్రవాల్ అరెస్ట్‌పై న్యాయ పోరాటానికి ఆ పార్టీ సిద్ధమైంది. కోర్టు ఈ కేసులో ఎలాంటి తీర్పునిస్తుందనే తెలియాల్సి ఉంది. ముందుగా సత్యేందర్ జైన్‌ను, ఆ తర్వాత మనీష్ సిసోడియాను, ఇప్పుడు కేజీ్రవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. సరిగ్గా లోక్‌సభ ఎన్నికల వేళ కేజీ్రవాల్‌ను అరెస్టు చేయడం ద్వారా ఆ పార్టీ శ్రేణులు డీలా పడేలా చేయాలనే బీజేపీ వ్యూహం ఉందనే అనే అనుమానాలు ఉన్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఎన్నికల్లో ఇండియా కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉంది. ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, గోవా, హర్యానా, అస్సాంలోనూ పోటీ చేయాలని ఆప్ నిర్ణయించింది. కేజీ్రవాల్‌ను అరెస్టు చేస్తారనే ప్రచారం దాదాపుగా ఏడాదిగా ఉండగా.. సరిగ్గా లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న వేళ అరెస్టు చేయడం వెనుక బీజేపీ రాజకీయ కుట్ర ఉన్నదని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. పార్టీని నడిపించేది ఎవరు అమ్ ఆద్మీ పార్టీకి కేజ్రీవాలే కన్వీనర్. ఆయనే స్టార్ క్యాంపెయినర్. ఆయన అరెస్టు పార్టీకి పెద్ద దెబ్బ. కేజ్రీవాల్ అరెస్టుతో ఆయన స్థానంలో ఆయన భార్య సునీత పార్టీ పగ్గాలు అందుకుంటారనే ప్రచారం ఉంది. పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఢిల్లీ మంత్రి ఆతిశీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

# రాగిడి లక్ష్మారెడ్డి బంగారం..

## మల్లారెడ్డి కంటే మంచోడు..




**మేడ్చల్ మల్కాజ్‌గిరి :** మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి బంగారం లాంటి మనిషి.. ఆయన మల్లారెడ్డి కంటే మంచోడు అని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రశంసి ంచారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సభలో మ ల్లారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ నియోజ కవర్గం పరిధిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అందరూ మనోళ్లే. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల చైర్మన్లు కూడా మనోళ్లే. అలా పని చేసి.. అన్నింటినీ సాధించుకున్నాం. బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే కార్యకర్తలు ఉన్నారు. ఒక్క పిలుపునిస్తే వేల సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ భయపడేది లేదు. రాగిడి లక్ష్మారెడ్డి బంగారం.. మల్లారెడ్డి కంటే మంచోడు. నా కంటే ఎక్కువ సేవ చేసిండు. ఎంతో మంది పేదలను ఆదుకున్నాడు. ఆపరేషన్లు చేయించాడు. రాగిడి లాంటి నాయకుడు మనకు ఎక్కడా దొరకడు. మనకు ఇంత మంచి ఎంపీ అభ్యర్థి దొరకడం మనందరి అదృష్టం. మల్కాజ్‌గిరి ఎంపీ నియోజకవర్గంలో ఏడుగురు ఎమ్మెల్యేలు మన దగ్గర్నే ఉన్నారు. 200 మందికి పైగా కార్పొరేటర్లు కూడా బీఆర్ఎస్సే. ఇతర పార్టీలకు కేడర్ లేదు.. నాయకులు లేరు. పోలింగ్ బూత్‌ల్లో కూర్చొనేందుకు కూడా నాయకుల్లేరు. కాంగ్రెస్ పార్టీలో ఓడిపోయిన నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు అని మల్లారెడ్డి పేర్కొన్నారు.

# రెవెన్యూ అధికారుల వేధింపులకు రైతు ఆత్మహత్య



**జనగామ :** జనగామ జిల్లాలో రెవెన్యూ అధికారుల వేధింపులకు ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపురం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పడమటి కేశావ పురం గ్రామానికి చెందిన రైతు రఘుపతి తన ఎకరం భూమి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. రిజిస్ట్రేషన్ కోసం సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్ రవీందర్ కలిసి రూ. 4 లక్షలు వసూళ్లు చేశారు. రైతు రఘుపతి నుంచి రూ. 4 లక్షలు తీసుకొని రెండేండ్లు గడుస్తున్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయలేదు. అప్పుగా డబ్బులు తెచ్చానని, తిరిగి ఇవ్వాలని బాధిత రైతు అధికారులను పలుమార్లు వేడుకున్నాడు. ఇద్దరు అధికారులు డబ్బులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రైతు రఘుపతి తన వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు కుటుంబ సభ్యులు డెడ్‌బాడీతో బచ్చన్నపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.

# టీడీపీ నాయకుల తప్పుడు ఆరోపణలపై సీఈవోకు

## వైసీపీ నాయకుల ఫిర్యాదు



**అమరావతి :** విశాఖ పోర్టులో భారీ ఎత్తున లభ్యమైన డ్రగ్స్ వెనుకాల వైసీపీ పెద్దల హస్తం ఉందని టీడీపీ చేస్తున్న ఆరోపణలపై వైసీపీ నాయకులు శుక్రవారం ఏపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఈవో ముఖేష్‌కుమార్‌మీనాను వైసీపీ నాయకులు పేర్నినాని , లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పేర్నినాని మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి ఆదారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేసే వారిపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. ఎన్నికల్లో వైసీపీని దెబ్బతీసేలా టీడీపీ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేశ్‌కు విదేశాల్లో ఉన్న కొందరితో సత్సంబంధాలు ఉన్నాయని వారే అక్కడి నుంచి డ్రగ్స్ తెప్పించారని ఫిర్యాదు చేశారు. డ్రగ్స్ స్వాధీనంపై లోతుగా విచారణ జరపాలని కోరారు. రాజకీయాల కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారిపోతాడని విమర్శించారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి చెక్కుల పంపిణీ చేసి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని ఆరోపించారు.

# ఆల్‌టైం గరిష్టానికి ఫారెక్స్ నిల్వల కిట్టి..

## మార్చి 15తో ముగిసిన వారంలో 6.396 బిలియన్ డాలర్లు వృద్ధి..!




**న్యూఢిల్లీ:** ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు 6.396 బిలియన్ డాలర్లు వృద్ధి చెంది 642.492 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. అంతకు ముందు వారం 10.47 బిలియన్ డాలర్ల వృద్ధితో 636.095 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. 2021 అక్టోబర్‌లో ఫారెక్స్ నిల్వలు 645 బిలియన్ డాలర్లతో ఆల్‌టైం గరిష్ట స్థాయిని తాకాయి. 2021 అక్టోబర్ తర్వాత డాలర్‌పై రూపాయి మారకం విలువ, అంతర్జాతీయ భౌగోళిక ఉద్రిక్తల ప్రభావంతో తగ్గిన ఫారెక్స్ నిల్వలు..

# నా జీవితం దేశానికి అంకితం..

# అరెస్ట్ తర్వాత కేజ్రీవాల్ తొలి రియాక్షన్

**న్యూఢిల్లీ :** తన జీవితం దేశానికి అంకితం అని అన్నారు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మద్యం కుంభకోణం కేసులో ఈడీ అరెస్ట్ తర్వాత ఆయన తొలిసారి మాట్లాడారు. ఎక్క డ ఉన్నా దేశం కోసం పనిచేస్తుంటానని పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ( అధికారులు కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం ఆయన్ని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఆ సమయంలో కేజ్రీవాల్ కోర్టు లోపలికి వెళ్తూ.. 'నా జీవితం దేశానికి అంకితం. లోపల ఉన్నా బయట ఉన్నా దేశం కోసం పనిచేస్తుంటా' అని పేర్కొన్నారు. ఆయనే కింగ్‌పిన్.. కేజ్రీ పాత్రను కోర్టుకు వివరించిన ఈడీమరోవైపు కేజ్రీవాల్‌ను ఈడీ పది రోజుల కస్టడీకి కోరింది. ఈ మేరకు మద్యం కుంభకోణంలో కేజ్రీవాల్ పాత్రపై కోర్టుకు వివరించింది. 28 పేజీల రిమాండ్ రిపోర్ట్‌ను ఈడీ కోర్టు ముందు ఉంచింది. సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు ఈడీ తరఫున వాదనలు వినిపిస్తున్నారు. ఈ కేసులో కేజ్రీవాల్ కింగ్‌పిన్ అని, మద్యం పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారని కోర్టుకు వివరించారు. 'మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ కింగ్‌పిన్. పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఇందులో సౌత్ గ్రూప్‌నకు అనుకూలంగా వ్యవహరించారు. ఇది రూ.వంద కోట్ల స్కామ్ కాదు.. రూ.600 కోట్ల స్కామ్. ఇందులో కేజ్రీ వాల్‌కు రూ.300 కోట్లు అందాయి. పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చుపెట్టింది ఈ డబ్బే. రూ.45 కోట్లు హవాలా ద్వారా గోవాకు పంపారు. ఆప్, సౌత్ గ్రూప్‌ల మధ్య విజయ్‌నాయర్ వారధిగా ఉన్నాడు. విజయ్ నాయర్ కంపెనీ నుంచి అన్ని ఆధారాలూ సేకరించాం. మా దగ్గర అన్ని ఆధా రాలూ ఉన్నాయి' అని ఈడీ వివరించింది. ఈ కేసులో



విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను పది రో జులు కస్టడీకి కోరింది. ప్రస్తుతం వాదనలు కొనసాగుతున్నాయి. న్యాయమూర్తి తీర్పుపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరుపర్చిన

# ఈడీ.. తీర్పుపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ :** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం మధ్యాహ్నం రౌస్ అవెన్యూ కోర్టు హాజరుపరిచారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేజ్రీని నిన్న ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ వైద్య పరీక్షల అనంతరం ఆప్ నేతను కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈ మేరకు మద్యం కుంభకోణంలో కేజ్రీవాల్ పాత్రపై ఈడీ కోర్టుకు వివరించింది. 28 పేజీల రిమాండ్ రిపోర్ట్‌ను ఈడీ కోర్టు ముందు ఉంచింది. సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు ఈడీ తరఫున వాదనలు వినిపిస్తున్నారు. ఈ కేసులో కేజ్రీవాల్ కింగ్‌పిన్ అని, మద్యం పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారని కోర్టుకు వివరించారు.

'మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ కింగ్‌పిన్. పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఇందులో సౌత్ గ్రూప్‌నకు అనుకూలంగా వ్యవహరించారు. ఇది రూ.వంద కోట్ల స్కామ్ కాదు.. రూ.600 కోట్ల స్కామ్. ఇందులో కేజ్రీవాల్‌కు రూ.300 కోట్లు అందాయి. పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చుపెట్టింది ఈ డబ్బే. రూ.45 కోట్లు హవాలా ద్వారా గోవాకు పంపారు. ఆప్, సౌత్ గ్రూప్‌ల మధ్య విజయ్‌నాయర్ వారధిగా ఉన్నాడు. విజయ్ నాయర్ కంపెనీ నుంచి అన్ని ఆధారాలూ సేకరించాం. మా దగ్గర అన్ని ఆధారాలూ ఉన్నాయి' అని ఈడీ వివరించింది. ఈ కేసులో విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను పది రోజులు కస్టడీకి కోరింది. ప్రస్తుతం వాదనలు కొనసాగుతున్నాయి. న్యాయమూర్తి తీర్పుపై ఉత్కంఠ కొనసాగుతోంది. విచారణ నేపథ్యంలో కోర్టు



వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కేయూ పోలీస్ స్టేషన్‌లో సీఐపై పోక్సో కేసు నమోదు

**వరంగల్ :** కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎస్ఐగా పని చేసి ప్రస్తుతం సీఐగా పొరుగు జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారి పై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదైనట్లు అధికారక సమాచారం. 2022లో కేయూలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో సదురు అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు తెలిసింది.

ఈ విషయంలో సదరు మహిళ భర్త పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఏఆర్‌కు అటాచ్ చేశారు. అనం తరం సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు, అటునుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన సదురు అధికారి ఇంకా మహిళతోనే సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో సదరు మహిళ కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు ఇటీవల కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గురువారం సదరు అధికారిపై లైంగికదాడికి యత్నం,

ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై కేయూ సీఐని వివరణ కోరగా నిజమే అని చెప్పారు. కేయూ పీఎస్‌లో కేసు నమోదు అయిందని, కస్టడీలో ఉన్నాడని చెప్పారు. రహస్యంగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.



## మీరు కేజ్రీవాల్‌ను అరెస్టు చేయగలరు.. ఆయన ఆలోచనను కాదు: పంజాబ్ సీఎం భగవంత్ మాన్



**న్యూఢిల్లీ:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేయడాన్ని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఖండించారు. 'మీరు కేజ్రీవాల్‌ను మాత్రమే అరెస్టు చేస్తారు. కానీ ఆయన ఆలోచనను బంధిస్తారు. కేజ్రీవాల్ ఒక వ్యక్తి కాదు..

## నిర్మల్ జిల్లాలో విషాదం.. కుక్కల దాడిలో నాలుగేండ్ల బాలిక మృతి



**నిర్మల్ :** నిర్మల్ జిల్లాలోని తాటిగూడ గ్రామంలో విషాదం నెలకొంది. వీధి కుక్కల దాడిలో గాయపడిన ఓ నాలుగేండ్ల చిన్నారి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. వివరాల్లోకి వెళ్తే.. తాటిగూడ గ్రామానికి చెందిన అమర్ సింగ్, సరిత దంపతులకు కూతురు భూక్యా శాన్వి(4) ఉంది.

# వైజాగ్ డ్రగ్స్ కంటైనర్ కేసులో ట్విస్ట్..

## అందులో ఉన్నవి డ్రగ్స్ కాదంటున్న సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టు

**వైజాగ్ :** వైజాగ్ డ్రగ్స్ కంటైనర్ కేసు కీలక మలుపు తిరిగింది. కంటైనర్‌లో ఉన్న స్టాక్ డ్రగ్స్ కాదని సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టు యాజమాన్యం తెలుపుతోంది. రొయ్యల మేత కోసం బ్రెజిల్‌లో ఈస్ట్ కొనుగోలు చేశామని.. కంటైనర్‌లో ఎలాంటి డ్రగ్స్ లేవని స్పష్టం చేసింది. కంటైనర్‌లో డ్రగ్స్ లేవని నిరూపిస్తామని స్పష్టం చేసింది. సీబీఐ విచారణకు పూర్తిగా సహకరిస్తామని తెలిపింది. అయితే, ఇప్పటికే పలు దఫాలుగా డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు చేసిన సీబీఐ అధికారులు.. మరోసారి పరీక్షలు చేయనున్నారు. మెజిస్ట్రేట్ ఎదుట 140 శాంపిల్స్‌ను పరీక్షించనున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవాలని సీబీఐ అధికారులు భావిస్తున్నారు. కంటైనర్‌లో ఉన్నవి డ్రగ్స్ అని నిర్ధారణ అయితే వీరభద్రరావు, కోటయ్య చౌదరిని సీబీఐ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది.కాగా, వైజాగ్ సీపోర్టులో డ్రగ్స్ బయటపడ్డ కేసులో సీబీఐ అధికారుల విధి నిర్వహణకు లోకల్ అధికారులు ఆటంకం కలిగించారని జరుగుతున్న ప్రచారంపై వైజాగ్ సీపీ రవిశంకర్ స్పందించారు. దర్యాప్తును ప్రభుత్వ అధికారులు అడ్డుకున్నారన్నది అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసును పూర్తిగా సీబీఐ దర్యాప్తు చేస్తుందని తెలిపారు. ఇంటర్‌పోల్ సమాచారంతో సీబీఐ సోదాలు నిర్వహించిందని వైజాగ్ సీపీ వెల్లడించారు. సీబీఐ అధికారుల వినతితోనే లోకల్ అధికారులు అక్కడికి వెళ్లారని తెలిపారు. నార్కోటిక్స్‌పై విశాఖ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని ఆయన పేర్కొన్నారు. వేల ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేశామని తెలిపారు. విద్యాసంస్థల్లో తరచూ సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.





నిందితులను ఎప్పటికప్పుడు అరెస్టు చేస్తున్నామని చెప్పారు.

# టికెట్లు అమ్ముకోవడంలో లాలూ నిష్ణాతుడు..

## కిడ్నీ తీసుకుని కూతురికి టికెట్ ఇచ్చాడు: సామ్రాట్ చౌదరి

**పాట్నా:** బీహార్ బీజేపీ నేత, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి  వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ టిక్కెట్లు అమ్ముకోవడంలో నిష్ణాతుడైన రాజకీయ నాయకుడని ఆరోపించారు. తన సొంత కూతురిని కూడా వదల్లేదని విమర్శించారు. ముందుగా ఆమె నుంచి కిడ్నీ తీసుకున్న లాలూ ఆ తర్వాత పార్టీ టికెట్ ఇచ్చాడని సామ్రాట్ చౌదరి అన్నారు. అయితే ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. సామ్రాట్ చౌదరి వ్యాఖ్యలను ఆర్జేడీ ఖండించింది. ఇలాంటి వ్యాఖ్యల ద్వారా కుష్వాహా వర్గాన్ని ఆయన అవమానిస్తున్నారని విమర్శించింది.కాగా, లాలూ కుమార్తె రోహిణి ఆచార్య తన కుటుంబంతో కలిసి సింగపూర్‌లో నివసిస్తున్నది. 2022 డిసెంబర్‌లో తండ్రికి కిడ్నీ దానం చేసింది. సింగపూర్‌లోని ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ జరిగింది. రోహిణి చాలా ఏళ్లుగా బీహార్‌కు దూరంగా ఉంది. అయితే ఇటీవల తల్లి రబ్రీ దేవి, తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, సోదరులు తేజ్ ప్రతాప్, తేజస్వీతో కలిసి ఆమె కనిపించింది.మరోవైపు పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన ప్రతిపక్షాల జన్ విశ్వాస్ ర్యాలీలో రోహిణి పాల్గొన్నది.

ఇండియా బ్లాక్ నాయకులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలలో రోహిణి పోటీ చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వెల్లువెత్తాయి. బీహార్‌లోని సరన్ సీటును ఆమెకు కేటాయించినట్లు తెలుస్తున్నది.



# తెలంగాణలో ఎంట్రన్స్ ఎగ్జామ్స్ తేదీల్లో మార్పు..

## షెడ్యూల్ కంటే ముందుగానే ఎంసెట్ పరీక్ష

**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జరగాల్సిన పలు ఎంట్రన్స్ టెస్టుల తేదీల్లో మార్పులు జరిగాయి. తెలంగాణ  (ఎంసెట్) పరీక్షను షెడ్యూల్ కంటే ముందుగానే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది.

అలాగే ఐసెట్ పరీక్షను ఒక్క రోజు పోస్ట్‌పోన్ చేసింది.ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఎప్‌సెట్ పరీక్షలు మే 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగాల్సి ఉంది. కానీ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మే 13వ తేదీన జరగనున్నాయి. పరీక్షలకు, ఎన్నికల తేదీకి ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని భావించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి ఎప్ సెట్ తేదీల్లో మార్పులు చేసింది. మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది.

మే 9, 10, 11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు నిర్వహి ంచనున్నారు.ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4, 5వ తేదీల్లో ఐసెట్ పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ జూన్ 4వ తేదీన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒక రోజు ఆలస్యంగా ఐసెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని ప్రకారం.. జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనుంది.



# రెండు శాతం తగ్గిన బంగారం ధరలు..

## అయినా రూ.66 వేల పైనే..!

**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ మార్కెట్లలో బలహీనతలతో శుక్రవారం దేశీయ బులియన్ మార్కెట్‌లో పది గ్రాముల బంగారం (24 క్యారట్స్) ధర రూ.875 తగ్గి రూ.66,575 వద్ద స్థిర పడిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ తెలిపింది. గురువారం దేశ రాజధానిలో తులం బంగారం ధర రూ.67,450 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే. మరోవైపు గురువారంతో పోలిస్తే కిలో వెండి ధర రూ.77,750 నుంచి రూ.760 తగ్గి రూ.76,990 వద్ద ముగిసింది. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం స్పాట్ గోల్డ్ (24 క్యారట్స్) ధర రూ.875 తగ్గి రూ.66,575 వద్ద ముగిసిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ దిలీప్ కుమార్ చెప్పారు. గ్లోబల్ మార్కెట్లలో కామెక్స్‌లో స్పాట్ గోల్డ్ ఔన్స్ ధర 35 డాలర్లు క్షీణించి 2167 డాలర్ల వద్ద ముగిసింది.బ్లింక్ ఎక్స్, జేఎం ఫైనాన్సియల్ (కమోడిటీ అండ్ కరెన్సీ) రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ ప్రణవ్ మెర్ స్పందిస్తూ.. స్విస్ నేషనల్ బ్యాంకు వడ్డీరేట్లు తగ్గించడంతో డాలర్ ఇండెక్స్ తిరిగి పుంజుకున్నది. ఫలితంగా ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో గురువారం ధరతో పోలిస్తే దాదాపు రెండు శాతం తగ్గింది అని తెలిపారు.




## నీట్ రద్దు, మహిళలకు నెలకు రూ. 3000 నగదు : ఏఐఏడీఎంకే మేనిఫెస్టో విడుదల



**న్యూఢిల్లీ :**రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఏఐఏడీఎంకే మేనిఫెస్టోను తమిళనాడు మాజీ సీఎం కే. పళనిస్వామి శుక్రవారం విడుదల చేశారు. రాష్ట్రాల గవర్నర్ల నియామకంలో సీఎంలను సంప్రదించాలని కేంద్రాన్ని కోర తామని మేనిఫె స్టోలో ఏఐఏడీఎంకే పేర్కొంది.నీట్ పరీక్ష రద్దు చేస్తామని, కర్ణాటకకు చెందిన మేకేదాటు బహుళార్థ సాధక ప్రాజెక్టును ఆపేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పార్టీ హామీ ఇచ్చింది. ప్రతి కుటుంబంలో మహిళకు నెలకు రూ. 3000 నగదు అందచేస్తామని హామీ ఇచ్చింది. కావేరి-గుందర్-వైగై, గోదావరి-కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టులను పునరుద్ధరిస్తామని తెలిపింది.చెన్నైలో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. భారత్‌లో శరణార్థులుగా నివసిస్తున్న శ్రీలంక తమిళులకు ద్వంద పౌరసత్వం కల్పిస్తామని వాగ్దానం చేసింది. కాగా తమిళనాడు సీఎం, డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్ ఇటీవల ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలోనూ దాదాపు ఇవే హామీలు గుప్పించారు.

## ఆశీర్వదించండి.. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతునవుతా : వినోద్ కుమార్



**కరీంనగర్ :** ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆపదలో అండగా ఉంటా. ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతునవుతా.. ప్రజలు ఒక్క సారి ఆలోచన చేసి తనను గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నగర మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, స్థానిక కార్పొరేటర్ సతీష్, నగర కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

తాను 2019లో ఎంపీగా ఓటమి చెందిన కూడా కరీంనగర్ లోనే నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని గుర్తు చేశారు. కానీ, బండి సంజయ్ ఎంపీ అయ్యాక ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో లేడని పేర్కొన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే దమ్ము తనకు ఉందని చెప్పారు.కానీ బండి సంజయ్ ఎంపీ అయ్యాక అభివృద్ధి కోసం నయాపైసా నిధులు తేలేదని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే ట్రిబుల్ ఐటీతో పాటు పరిశ్రమలను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్, జక్కుల నాగరాజు యాదవ్, సాయి, వెంకట్, శేఖర్ రావు, ఏనుగు తిరుపతి రెడ్డి, ఆనంద్, దూలం సంపత్, సూరి, అనిల్, సాయికృష్ణ తదితరులు.


## సుప్రీంకోర్టు చీవాట్లతో దిగొచ్చిన తమిళనాడు గవర్నర్.. మళ్లీ

### తమిళనాడు క్యాబినెట్‌లోకి పొన్ముడి

**న్యూఢిల్లీ :**సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టడంతో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి దిగొచ్చారు. తమిళనాడు మాజీ మంత్రి పొన్ముడితో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేందుకు అంగీకరించారు. అక్రమాస్తుల కేసులో పొన్ముడికి గతంలో జైలుశిక్ష పడింది. దాంతో ఆయన ఎమ్మెల్యే సభ్యత్వం రద్దయింది. హైకోర్టు విధించిన శిక్షను సవాల్ చేస్తూ పొన్ముడి సుప్రీంకోర్టును ఆశ్ర యించడంతో.. సర్వోన్నత న్యాయస్థానం పొన్ముడికి హైకోర్టు విధించిన శిక్షను నిలిపి వేస్తూ ఆదేశాలు ఇచ్చింది.దాంతో పొన్ముడి ఎమ్మె ల్యేగా కొనసాగుతారని తమిళనాడు స్పీకర్ ప్రకటించారు. ఆ వెంటనే సీఎం స్టాలిన్ పొన్ముడి పేరును మంత్రిగా సిఫారసు చేశారు. అయితే అందుకు గవర్నర్ నిరాకరించారు. దాంతో స్టాలిన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. స్టాలిన్ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు గవర్నర్ ఆర్ఎన్ రవికి చీవాట్లు పెట్టింది. తాము ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం సాయంత్రం లోపు పొన్ముడిని మంత్రిగా నియమించడంపై నిర్ణయం తీసుకోవాలని డెడ్‌లైన్ పెట్టింది.దాంతో గవర్నర్ ఆర్ఎన్ రవి దిగొచ్చారు. పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు సమ్మతి తెలిపారు. కోర్టు తీర్పును ధిక్కరించాలనే ఉద్దేశం తనకు లేదని చెప్పారు. గత పరిణామాల ఆధారంగానే తాను పొన్ముడితో మంత్రిగా ప్రమాణం చేయిం చలేదని వివరణ ఇచ్చారు. గవర్నర్ ఆర్ఎన్ రవి పొన్ముడితో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.



## పర్యాటకులతో ఉన్న సఫారీ వాహనాన్ని ఎత్తి పడేసిన ఏనుగు.. తర్వాత ఏం జరిగిందంటే?



**కేప్ టౌన్:** పర్యాటకులు ఉన్న సఫారీ వాహనాన్ని ఒక ఏనుగు పలుమార్లు ఎత్తి పడే సింది.దీంతో ఆ వాహనంలో ఉన్న వారు తమ ప్రాణాలపై ఆశలు వదులుకున్నారు. అయితే ఆ ఏనుగు పక్కకు వెళ్లడంతో వారు క్షేమంగా బయటపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దక్షిణాఫ్రికాలో ఈ సంఘటన జరిగింది. సోమవారం కొంత మంది పర్యాటకులు పిలానెస్‌బర్గ్ నేషనల్ పార్క్ ను సందర్శించారు. సుమారు 22 మంది సఫారీ వాహనం ఎక్కి ఆ పార్క్‌లో తిరిగారు.కాగా, సఫారీ వాహనాన్ని భారీ ఏనుగు అడ్డుకున్నది.



# తెలంగాణ వీణ

# సినిమా



శనివారం, మార్చి 23 2024




# సినిమా రివ్యూ.. పొట్టచెక్కలు చేసే 'ఓం భీమ్ బుష్'




రాజరాజచోర, సామజవరగమన సినిమాలతో కామెడీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాడు యువహీరో శ్రీవిష్ణు. ఆయన నటించిన హారర్ కామెడీ థ్రిల్లర్ 'ఓం భీమ్ బుష్'. ఈ శుక్రవారం విడుదలైంది. నిజానికి సినిమా ఆద్యంతం కామెడీ పండించటానికి శ్రీవిష్ణు ఒక్కడుంటే చాలు. కానీ ఈ సినిమాలో శ్రీవిష్ణుతోపాటు ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ కూడా తోడయ్యారు. దాంతో సినిమా అంచనాలు ఆకాశాన్ని తాకాయి. మరి ఆ అంచనాలకు తగ్గట్టు సినిమా ఉందా? నవ్వించడంలో దర్శకుడు శ్రీహర్ష సక్సెస్ అయ్యాడా? అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే ముందు కథలోకెళ్లాలి.కథ గురించి క్రిష్(శ్రీవిష్ణు), వినయ్ గుమ్మడి(ప్రియదర్శి), మ్యాడీ రేలంగి(రాహుల్ రామకృష్ణ) లెగసీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థులు. వీరి అల్లరి భరించలేక, బలవంతంగా వీరిని పాస్ చేయించి మరీ యూనివర్సిటీ నుంచి బయటకి గెంటుతాడు ఆ కళాశాల ప్రొఫెసర్ (శ్రీకాంత్ అయ్యంగార్). షెల్టర్ పోవడంతో ముగ్గురూ భైరవపురం చేరుకుంటారు. ఆ ఊరులో ఎ టు జెడ్ సర్వీసెస్ అనే దుకాణం తెరుస్తారు. తమకు తెలిసిన విద్యలను ఉపయోగించి, అందరినీ తెలివిగా మోసం చేస్తూ డబ్బు సంపాదిస్తుంటారు. అయితే, వీళ్లు ముగ్గురూ చేస్తున్న మోసం ఆ ఊరు జనానికి తెలిసిపోతుంది. దాంతో ఆ ఊరి పెద్ద ఈ ముగ్గురికి ఓ పరీక్ష పెడతాడు. ఆ ఊళ్లో ఉన్న సంపంగిమహల్‌లో బంగారు నిధి ఉంటుంది. ఆ నిధిని తీసుకొస్తే మీరు మోసగాళ్లు కాదని నమ్ముతాం అంటారు. అసలు విషయం ఏంటంటే.. ఆ మహల్లో దెయ్యం ఉంటుంది. దానిపేరు సంపంగి. ఈ విషయం తెలిసి కూడా ఆ మహల్లోకి అడుగుపెడతారు హీరోలు ముగ్గురూ. మరి వారి మహల్లోకెళ్లిన ముగ్గురుకీ ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఆ మహల్లోని సంపగి దెయ్యం కథేంటి? ఈ ప్రశ్నలకు సమధానమే మిగతా కథ..కథా విశ్లేషణ'లాజిక్కుల్లేవు.. ఓన్లీ మ్యాజిక్కే' అని ముందే దర్శకుడు చెప్పేశాడు కాబట్టి, లాజిక్కులు వెతక్కూడదు. నవ్వించడమే ప్రధాన ఎజెండాగా పెట్టుకొని తీసిన సినిమా ఇది. దానికి తగ్గట్టే కథ, కథనం రాసుకున్నాడు. డైలాగులు కూడా. శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ సినిమా ఆద్యంతం పగలబడి నవ్వించారు. వారి నుంచి వచ్చే చిన్న చిన్న డైలాగులు ప్రేక్షకుల పొట్టచెక్కలు చేస్తాయి. నిజానికి నవ్వించడం కష్టమైన ప్రక్రియ. అందుకు తగ్గట్టుగా డైలాగులు రాసుకోవడం ఇంకా కష్టమైన ప్రక్రియ. ఈ విషయంలో దర్శకుడ్ని అభినందించకుండా ఉండలేం. ఇలాంటి స్క్రిప్ట్ రాయడం తేలికైన విషయం మాత్రం కాదు. సినిమా నిడివి రెండు గంటల 10 నిమిషాలు మాత్రేమే. దానిలో చివరి పావుగంట మినహా.. సినిమా అంతా సరదాగా సాగిపోయింది. చివరి పది నిమిషాలు మాత్రం చాలా ఇబ్బంది అనిపించింది. ఎంత లాజిక్కులతో పని లేకపోతే మాత్రం.. ఫిక్షన్‌కి కూడా అందని విషయాలు తెరపై జరుగుతుంటే చూసే ప్రేక్షకులకు ఇబ్బంది అనిపిస్తుంది. అదే జరిగింది.

నటీనటుల నటనశ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ.. ముగ్గురూ నాన్‌స్టాప్‌గా నవ్వించారు. ఓ విధంగా సినిమా మొత్తాన్ని ఈ ముగ్గురే భుజాలపై మోశారనాలి. ఇక పాత్ర నిడివి తక్కువే అయినా శ్రీకాంత్ అయ్యంగార్ కూడా చాలా బాగా చేశాడు. మిగతా పాత్రధారులకు అంత ఇంపార్టెంట్ లేదు. అయితే ఆ దెయ్యం పాత్ర పోషించిన కుర్రాడెవరోకానీ.. చాలా బాగా చేశాడు. అతను బేసిగ్గా క్లాసికల్ డాన్సర్ కావడం చేత, అద్భుతంగా నటించాడు, నర్తించాడు.టెక్నికల్‌గాజిఈ సిని మా విషయంలో ముందు మాట్లాడుకోవాల్సింది దర్శకుడి గు రించి. గత చిత్రాలకు భిన్నమైన కథను రాసుకొని, దాన్ని చక్క గా తీశాడు కూడా. ఏ ఉద్దేశంతో ఈ సినిమా చేశాడో అది నెరవేరిందనే చెప్పాలి. నవ్వించడం కోసమే ఈ సినిమా. అను కున్నట్టే నవ్వించాడు. ఆ విషయంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. డైలాగులు నిజంగా సూపర్. చిన్న చిన్న డైలాగులతో పకపకా నవ్వించాడు దర్శకుడు శ్రీహర్ష. సన్నీ ఎం.ఆర్ పాటలు వినడానికీ, చూడ్డానికీ కూడా బాగున్నాయి. నేపథ్య సంగీతం అయితే నెక్ట్స్ లెవల్. కెమెరా టింట్ కూడా కొత్తగా ఉంది.

# 'దేవర' నుంచి క్రేజీ ఫొటో పంచుకున్న మూవీ యూనిట్.. ఎన్టీఆర్ లుక్ అదిరిందిగా..



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'దేవర' ఈ సిని మాలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి దేవర టీమ్ కొత్త ఫొటోను పంచుకుంది.దేవర సినిమా షూటింగ్ విరామ సమయంలో దిగిన ఫొటోను దేవర టీమ్ ఎక్స్ వేదికగా పంచుకుంది. ఇక ఈ ఫొటోలో ఎన్టీఆర్ నడుముపై చేతులో వేసుకొని ఠీవీగా కనిపిస్తుండగా.. అతడితో పాటు డైరెక్టర్ కొరటాల శివ, కొరియోగ్రాఫర్ రాజు సుందరం కనిపిస్తున్నారు. ఇక దేవర టీమ్ ప్రస్తుతం గోవాలో ఉన్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఒక పాట చిత్రీకరణలో భాగంగా టీమ్ అక్కడికి వెళ్లినట్లు సమాచారం.మరోవైపు ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను మేకర్స్ లాంచ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మే 20 జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు ఈ సందర్భంగా ఆరోజే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయన న్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తది తరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# శరవేగంగా నాగ చైతన్య 'తండేల్' షూటింగ్.. వర్కింగ్ స్టిల్స్ షేర్ చేసిన మేకర్స్



టాలీవుడ్ హీరో అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ . మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు ఎసెన్స్ ఆఫ్ తండేల్ అంటూ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది.ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి వర్కింగ్ స్టిల్స్ ను చిత్రయూనిట్ నెటిజన్లతో పంచుకుంది.. నాగ చైతన్య, సాయి పల్లవితో పాటు దర్శకుడు చందూ మొండేటి, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు ఈ వర్కింగ్ స్టిల్స్‌లో కనిపించారు. ఈ ఫొటోలలో సినిమాలో తీయబోయే సీన్స్ గురించి చందు మొండేటి నాగ చైతన్యతో పాటు అల్లు అరవింద్ కు వివరించే సెటప్ కనిపిస్తోంది. మరోవైపు సాయి పల్లవి ఒక పాపను ఎత్తుకోవడం చూడవచ్చు. కాగా దీనికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇక ఈ సినిమాను దసరా కానుకగా అక్టోబర్ 11న విడుదల చేయడానికి తెలుస్తుంది.

# 'దేవర' మూవీలో ఎన్టీఆర్ భార్యగా నటిస్తున్న : శ్రుతి మరాఠే



'ఆర్‌ఆర్‌ఆర్' వంటి బ్లాక్ బస్టర్ తరువాత టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర'కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ నుంచి అదిరిపోయే గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా దేవర పార్టు 1 ముందుగా నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 5న విడుదల కావడం లేదన్న విషయం తెలిసిందే. సైఫ్ అలీఖాన్‌కు గాయం కావడంతో ఈ మూవీ షూటింగ్‌ను కొద్దిరోజులు నిలిపివేశారు. దీంతో ఈ మూవీని దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల చేయనున్నారు.

# అప్పుడే ఓటీటీలోకి వరుణ్ తేజ్ ఆపరేషన్ వాలెంటైన్




టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ నటించిన చిత్రం ఆపరేషన్ వాలెంటైన్ . వార్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహించాడు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (భారత వైమానిక దళం)కు డెడికేట్ చేస్తూ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 2న గ్రాండ్‌గా విడుదలైంది. కాగా ఇప్పుడు సైలెంట్‌గా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తోంది.కేవలం 20 రోజుల్లోనే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి డిజిటల్ డెబ్యూ ఇచ్చింది. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. త్వర లోనే దక్షిణాది ప్రధాన భాషల్లో రిలీజ్ చేసేం దుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇక హిందీ వెర్షన్ థియేటర్లలో విడుదలైన తర్వాత 56 రోజులకు డిజిటల్ డెబ్యూ ఇవ్వనుంది. ఈ చిత్రంలో నవ్‌దీప్, రుహానీ శర్మ, పరేశ్ పహుఆ, శతఫ్ ఫిగర్, సంపత్, అలీ రెజా కీలక పాత్రల్లో నటించారు. ఏరియల్ డ్రామాగా వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. మరి ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటుందో చూడాలి. ఆపరేషన్ వాలెంటైన్ లో వరుణ్ తేజ్ ఫైటర్ పైలట్‌గా నటించగా.. మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించింది.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Fiat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Edil Kapra, Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35658720, RNI Reg NO: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written